


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 17 | బుధవారం 5 - 2 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 17 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 5 WEDNESDAY FEBRUARY 2025 PAGES : 8 Rs :2-00

## పీ4 విధానంపై ప్రజల నుంచి అభిప్రాయాల సేకరణకు పోర్టల్

### ఉగాది నుంచి పీ4 విధానం అమలు :- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



అమరావతి: పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పీ4 విధానాన్ని ఉగాది పండుగ నుంచి ప్రారంభిచనున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పీ4 విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది...అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూ తనివ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని సీఎం అన్నారు. దీనిపై సమగ్ర విధి విధానాలను రూపొందించేందుకు ప్రజల నుంచి సలహాలు, సూచనలు, అభిప్రాయాలను తీసుకునేందుకు ప్రత్యేకంగా పోర్టల్‌ను తీసుకురావాలని అధికారులను సీఎం ఆదేశించారు. పేదరిక నిర్మూలన విషయంలో ప్రజల అభిప్రాయాలు, ఆలోచనలను తీసుకుని పీ4 విధానాన్ని అమలు చేయనున్నట్లు సీఎం తెలిపారు. సచివాయంలో ప్లానింగ్ శాఖపై సమీక్ష సందర్భంగా పీ4 కార్యక్రమం ప్రారంభంపై అధికారులతో చర్చించారు. పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలతో పాటు కొంత ఉన్నత స్థాయిలో ఉన్నవారు పేదలకు సాయం చేసేందుకు ముందుకొస్తున్నారని....వీరందరినీ ఒక గొడుగు కిందకు తెచ్చి పీ4 విధానం అమలు చేస్తామని చెప్పారు. ఇదే సమయంలో ప్రత్యేక సర్వే ద్వారా అట్టగుడున ఉన్న వర్గాలను గుర్తించి...వారికి సాయం అందేలా చేస్తామన్నారు. దీనికోసం అవసరమైన డేటాను సేకరించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పలువురు పారిశ్రామిక వేత్తలు తమ సొంత ఊళ్లు, మండలాలను అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చారని...అలా ఆసక్తి ఉన్న వారిని స్వయంగా ఆహ్వానించి...ఉగాది రోజున పీ4 కార్యక్రమాన్ని ఆవిష్కరిస్తామన్నారు. పబ్లిక్-ప్రైవేట్-పీపుల్స్-పార్ట్నర్‌షిప్ విధానం అమలు ద్వారా పేదరిక నిర్మూలకు అడుగులు వేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్, ప్లానింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు .

## గతంలో ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామాలకు 16 పైసలు చేరేవి: ప్రధాని మోదీ




రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్ సభలో చర్చ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారు. నా ప్రభుత్వాన్ని మూడోసారి కూడా ఎన్నుకున్నం దుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుకుం టున్నాన ంటూ మోదీ తన ప్రసంగం ప్రారం భించారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని అన్నారు. పేదరిక నిర్మూలనే తమ ప్రధాన ధ్యేయమనిచెప్పారు. వికసిత్ భారత్ సాధనే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని, ఈ క్రమంలో మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాల్సి ఉందని మోదీ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గత యూపీఏ పాలనపై విమర్శనాస్త్రాలు సంధించారు. "గత ప్రభుత్వాలు గరీబీ హఠావో అంటూ నినాదాలు మాత్రమే ఇచ్చాయి. మేం గత పదేళ్ల కాలంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటికి తీసుకువచ్చాం. కొందరు నేతలు బంగ్లాలు కట్టుకోవడంపై దృష్టి సారించారు. మేం ప్రతి ఇంటికీ మంచి నీరు అందించడంపై దృష్టి సారించాం. దేశంలో పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు కట్టించాం. కొందరు నేతలు కేవలం పేదలతో ఫొటోలు దిగేందుకే ఉత్సాహం చూపిస్తుంటారు...

## తిరుపతిలో ఇవాళ మేం ఓడి గెలిచాం... వాళ్లు గెలిచి ఓడిపోయారు: రోజా

### తిరుపతి డిప్యూటీ మేయర్ పదవి టీడీపీ కైవసం

### తీవ్రస్థాయిలో స్పందించిన రోజా: వ్యవస్థల ఉదాసీన వైఖరి, అధికార దుర్వినియోగం గెలిచాయని వ్యాఖ్యలు



అమరావతి: తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పదవి టీడీపీ కైవసం కావడం తెలిసిందే. దీనిపై వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా తీవ్రస్థాయిలో స్పందించారు. తిరుపతి నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో తమ అభ్యర్థి ఓటమిని ప్రజా స్వామ్య ఓటమిగా రోజా అభివర్ణించారు. ఒక్క ఓటు ఉన్న టీడీపీ కార్పొరేటర్ గెలిచారని వ్యంగ్యం ప్రదర్శించారు."మేం విప్ జారీ చేశాం... విప్ ధిక్కరించిన మా సభ్యులను రిటర్నింగ్ అధికారి అనర్హు లుగా ప్రకటించాలి... కానీ అలా జరగలేదు... తిరుపతి డిప్యూటీ మేయర్ ఉప ఎన్నిక ఎంత ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిందో దీన్నిబట్టే అర్థం చేసుకోవచ్చు" అని రోజా విమర్శించారు. తాము ఓడిపోలేదని... వ్యవస్థల ఉదాసీన వైఖరి, అధికార దుర్విని యోగం గెలిచాయని పేర్కొన్నారు. "తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీషను విధి నిర్వహణలో అవమానిం చారు. లోపల కార్పొరేషన్ సమా వేశం జరు గుతుంటే... బయట శిరీష ఆందోళన చేసే పరిస్థితి ఏర్పడడం దేనికి సంకేతం? తిరుపతి ఎంపీ గురుమూర్తి ప్రయాణి స్తున్న బస్సుపై దాడి, నిన్న బస్సులో బయ ల్దేరిన వైసీపీ కార్పొరేటర్లు నేడు రాకపో వడం, నిన్న మాతో వచ్చి... నేడు మాకు వ్యతిరేకంగా ఓటు వేయ డం గతరాత్రి జరిగిన పరిణామాలకు కొనసా గింపు కాదా" అని రోజా ప్రశ్నించారు .స్వామి వారితో పాటు ప్రజలు గమనిస్తున్నారని, సమ యం వచ్చిన ప్పుడు సమాధానం చెబుతారని రోజా స్పష్టం చేశారు. చివరిగా ఒకటే చెబుతున్నా.... మేం ఓడి గెలిచాం... వాళ్లు గెలిచి ఓడిపోయారు అంటూ వ్యాఖ్యా నించారు.

## టీడీపీ ఎంపీలతో కలిసి పని చేసేందుకు కూడా సిద్ధం: వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి



అమరావతి: పోలవరం ప్రాజెక్ట్ విషయంలో రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోబోమని వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు. అవసరమైతే పార్టీలకు అతీతంగా ఎంపీలతో కలిసి లోక్ సభలో పోరాడేందుకు తాము సిద్ధమని చెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవా దాలు తెలిపే చర్చలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.పోలవరం ప్రాజెక్ట్ కెపాసిటీని తగ్గించవద్దని మిథున్ రెడ్డి కోరారు. ప్రాజెక్ట్ కెపాసిటీ 194 టీఎంసీలని... ఏడున్నర లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేలా ప్రాజెక్ట్ ని డిజైన్ చేశారని తెలిపారు. ప్రాజెక్ట్ ఎత్తును తగ్గిస్తూ బడ్జెట్ లో ప్రతిపాదనలు పెట్టారని.... దీనివల్ల ప్రాజెక్ట్ కెపాసిటీ 194 టీఎంసీల నుంచి 115 టీఎంసీలకు పడిపోయిందని చెప్పారు. కేవలం 3.20 లక్షల ఎకరాలకు మాత్రమే నీరు అందుతుందని తెలిపారు. దీనివల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని చెప్పారు. ఈ అన్యాయాన్ని ఎదిరించేందుకు టీడీపీ ఎంపీలతో కలిసి పని చేసేందుకు కూడా సిద్ధమేనని అన్నారు. కెపాసిటీ తగ్గిస్తే బనకచర్లకు నీరు ఎలా అందుతుందని ప్రశ్నించారు.మార్గదర్శి సంస్థ రూ. 2,600 కోట్ల కుంభకోణానికి పాల్పడిందని చెప్పారు. మార్గదర్శి కుంభకోణంపై దర్యాప్తు చేయాలని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయవద్దని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో క్రమంగా ఇంగ్లీష్ మీడియంను రద్దు చేస్తున్నారని విమర్శించారు.



## వ్యాయామం చేస్తూ, సమతుల్యమైన ఆహారం తీసుకుంటే మానవ మనుగడలో వ్యాధులను అధిగమించవచ్చు

రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 4: ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధి బారి నుంచి ప్రజలు తప్పించుకోవాలంటే జీవన శైలిలో మార్పు రావాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. "ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం" సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో మంగళవారం అవగాహన కార్యక్రమాలు జరిగాయి. వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా చేపట్టిన ర్యాలీని జిల్లా కలెక్టర్ వెంకట మురళి జెండా ఊపి ప్రారంభించారు. నర్సింగ్ విద్యార్థులు, మున్సిపల్ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, అధికారులతో కలిసి కలెక్టర్ ర్యాలీలో పాల్గొన్నారు. దుర్వ్యసనాలకు దూరంగా ఉండి, క్యాన్సర్ ముప్పును నిరోధిద్దాం అంటూ విద్యార్థులు ప్లకార్డులు చేతబూని నినదించారు. అనంతరం పాత బస్టాండ్ కూడలిలో మానవహారం నిర్వహించారు. క్యాన్సర్ ను ఎదుర్కోవడానికి ప్రజల ఆహార అలవాట్లలో మార్పు అవసరమని కలెక్టర్ చెప్పారు. చెడు వ్యసనాలు మానాలని కోరారు. ప్రాథమిక స్థాయిలో ఉన్నప్పుడే క్యాన్సర్ వ్యాధిని అరికట్టగలమన్నారు. దశలు దాటితే ప్రాణాంతకమన్నారు. క్యాన్సర్ వ్యాధిపై ప్రజలు అవగా హన కలిగి ఉండాలన్నారు. సమతుల్యమైన ఆహారం తీసుకోవాలని ఆయన సూచించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలకు బానిసలై క్యాన్సర్ కు గురి కావద్దని కలెక్టర్ చెప్పారు. నిండు నూరేళ్లు జీవించాలంటే మీ ఆరోగ్యం మీ చేతిలోనే ఉందన్నారు. మీ అలవాట్లు, జీవనశైలిలో మార్పు ద్వారానే వ్యాధి వ్యాప్తిని పూర్తిస్థాయిలో అరికట్టగలమన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వ్యాయామం చేయాలని, శారీరక శ్రమ ఎంతో ఉపయుక్తమన్నారు. ప్రజలు చైతన్యవంతులై క్యాన్సర్ మహమ్మారిని సమాజం నుంచి పారదోలాలన్నారు. ఎన్నో ప్రమాదకరమైన రోగాలు, వ్యాధులు, వైరస్ లతో మానవజాతి ఇబ్బందులు పడినప్పటికీ సమర్థంగా ఎదుర్కొన్నట్లు చెప్పారు. దుర్వ్యసనాలు, మాదక ద్రవ్యాలు, చెడు అలవాట్లు, నిర్లిప్తత, అవగాహన లోపంతో ప్రజలు క్యాన్సర్ కు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాధి నివారణకు పూర్తిస్థాయిలో మందులు లేనందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జీవనయానంలో మార్పుల కొరకు ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. వ్యాయామం చేస్తూ, సమతుల్యమైన ఆహారం తీసుకుంటే మానవ మనుగడలో వ్యాధులను అధిగమిం చవచ్చన్నారు. సర్వసాధారణంగా ప్రజలలో అధిక సంఖ్యలో నమోదయ్యే బిపి, షుగర్ వ్యాధులనుంచి బయటప డవచ్చన్నారు. నేటి యువత దేశం, సమాజానికి ఉపయోగపడేలా క్రమశిక్షణతో మెలగాలని ఆయన కోరారు. క్యాన్సర్ రాకుండా ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి, మంచి ఆహారం తీసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, మహిళా, శిశుసంక్షేమ శాఖ పీడీ ఉమా, డి ఆర్ డి ఎ పీడీ పద్మ, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ నారాయణ భట్టు, ఎన్ సి డి సి.డి. డాక్టర్ సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.





RNI : APBIL/2023/86665

రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

# ఫిబ్రవరి 6న పిడిఎస్ రైస్ బహిరంగ వేలం



భీమవరం(రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 4:జిల్లాలో నిల్వ ఉన్న 48.330 మెట్రిక్ టన్నుల పిడిఎస్ రైస్ ను ఫిబ్రవరి 6న బహిరంగ వేలం వేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.వివిధ 6ఎ కేసులలో సీజ్ చేయబడిన 48.330 మెట్రిక్ టన్నుల పిడిఎస్ రైస్ (ప్రజా పంపిణీ బియ్యాన్ని) జిల్లాలోని ఉండి యం.యల్.యస్ పాయింట్ నందు నిల్వ చేయడం జరిగిందన్నారు. విచారణ అనంతరం 6ఎ కేసులు ముగియడంతో సీజ్ చేయబడిన ప్రజా పంపిణీ బియ్యాన్ని కిలో ఒక్కంటికి రూ.20/- చొప్పున ధర నిర్ణయించి బహిరంగ వేలం ద్వారా అమ్మకానికి ఉంచడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 6వ తేదీ ఉదయం 11.00 గంటలకు ఉండి ఎం ఎల్ ఎస్ పాయింట్ వద్ద బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన వ్యాపారస్తులు జీఎస్టీ లైసెన్స్ కలిగి ముందుగా రూ.5,000/- ధరావత్తు సొమ్మును చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేలంలో హెచ్చు పాటదారునికి సరుకును అప్పగించడం జరుగుతు ందన్నారు. వేలం పాట వాయిదా వేయుట, నిలుపుదల చేయుట, పూర్తిగా రద్దు చేయుటకు జిల్లా యంత్రాంగానికి అధికారాలు ఉన్నాయని ఆ ప్రకటనలో జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు.

# దాల్వా వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



రాయల్ జర్నలిజం (కాకుమాను) ప్రస్తుత రబీ సీజన్ సమయంలో పైరుల పట్ల పలు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని రైతులకు మండల వ్యవసాయ శాఖ అధికారి కె కిరణమై పలు సూచనలను తెలిపారు. కాకుమాను మండల పరిధిలోని రేటూరు, అప్పాపురం, గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈ రబీ సీజన్లో రైతులు వేసిన పంటలు వివరాలను ఆయా ఆర్ఎస్కె లందు ఈ క్రాపు బుకింగ్ చేయించుకోవాల్సిందిగా తరువాత ఈ కేవైసీ కూడా పూర్తి చేయించుకోవాల్సిందిగా కోరారు. దాల్వ వరిలో మెలకువలు మరియు జింక్ లోపం గురించి తెలియజేసి వాటి నివారణ ముడి జింక్1కేజీ చొప్పున స్ప్రే చేయవలసిందిగా తెలియజేశారు ఇంకా మొదటి దఫా ఎరువులు పూర్తి అయినాయి కనుక రెండో దఫా 25 కేజీలు యూరియా ఒక 25 కేజీలు 20. 20.0.13 ఎరువులను పంట కు వేయించుకోవాల్సిందిగా తెలియజేశారు ఆయా గ్రామ వి ఏ ఏ లు %చీ%. అప్పారావు మహేంద్ర నాయక్ లు ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ కార్యాలయం స్థలమును కబ్జా చేసిన నిందితులు అరెస్ట్



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 4: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేరుతో రిజిస్ట్రేషన్ అయిన స్థలమును కబ్జా చేసి తప్పుడు డాక్యుమెంట్స్ పుట్టించిన వారిని పట్టణ పోలీస్ లు అరెస్ట్ చేశారు. బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు డిఎస్పి రామాంజనేయులు నేతృత్వంలో సీఐ ఆర్ రాంబాబు కేసు నమోదు చేసి ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందన్నారు. మంగళవారం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో డీఎస్పీ రామాంజ నేయులు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముద్దాయి లను సెక్షన్ 3,4 ల్యాండ్ గ్రాబ్బింగ్ యాక్ట్ లో అరెస్టు చేసి పలు ఐపీసీ సెక్షన్ ల క్రింద ఎఫ్ఐ ఆర్ నమోదు చేయటం జరిగిందని తెలిపారు. ముప్ప సుబ్బారావు వారి అబ్బాయి హరీష్ తెలుగుదేశం పార్టీ మీద ఉన్న అభిమానంతో వాళ్ల పూర్వీకులకు సంబంధించిన 9.50 సెంటు భూమిని పట్టణంలో శ్రీనివాస నగర్ కాలనీలో తెలుగుదేశం పార్టీ కార్యాలయమునకు బహుమతి గా చంద్రబాబు నాయుడు పేరు మీద రిజిస్ట్రేషన్ నెంబర్ 2911/2000 ప్రకారం రిజిస్ట్రేషన్ చేయి ంచి ఇచ్చినారు. అయితే 2011 వ సంవత్సరంలో వెంగళవిహార్ కు చెందిన సత్యానందం అనే అతను మార్పు సతీష్ పేరు మీద వారి తల్లి నిర్మలాదేవి రిజిస్ట్రేషన్ నెంబర్ 3189/2010 గా చేయించి ఇచ్చినట్లుగా తప్పుడు ధృవపత్రాలను సృష్టించారు. సదరు విషయముపై అప్పటి తాహసిల్దార్ సత్యనారాయణ ఫిర్యాదు చేయగా టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి ఆ కేసులో ముద్దాయిలుగా ఉన్న మార్పు సతీష్, మార్పు నిర్మలాదేవి, మార్పు యోహాన్, సత్యానం దం గుజ్జర్లపూడి ఎసెబు, డాక్యుమెంట్ రైటర్ నరసింహారావును అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. అయినప్పటికీ వారు ఆ డాక్యుమెంట్లను ఆధారం చేసుకుని సత్యానందం అనే అతను వారి అక్క కారుమూరి సత్యవేదం కు విక్రయించినట్లు తెలిపారు. ఆమెను పోలీసులు ఇప్పుడు(ఏ1) గా చేర్చారు. అనంతరం ఆమె బుడ్డి శ్రీనివాసరావుకు విక్రయించింది. ఇతనును (ఎ2) గా ఉన్నాడు. శ్రీనివాసరావు నక్కల లలితకు విక్రయించారు. ఈమె (ఏ3) గా ఉన్నది. నక్కల లలిత కోట శివారెడ్డి కు (ఎ4), ఇతను ఉప్పాల కోటేశ్వరరావు కు (ఎ5), అనంతరం నక్కల సత్తార్ రెడ్డికి (ఎ6), డాక్యుమెంట్లు ఆరుసార్లు చేతులు మారాయి అని తెలిపారు. పట్టణ అధ్యక్షులు గొల్లపల శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందని తెలిపారు. ముద్దాయిల వద్ద నుండి తప్పుడు డాక్యుమెం టులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలియపరిచారు. అనంతరం వారిని కోర్టుకు హాజరుపరచడం జరుగుతుందని డీస్పీ తెలిపారు.

**పట్టణంలో పలు ఆక్రమణలపై స్పందన**

బాపట్ల పట్టణంలో సదరు ముద్దాయిలు అనేక చోట్ల ఆక్రమణలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. సదరు బాధితులు ముందుకు వస్తే వారి భూములను వారికి తిరిగి అప్పగించడం జరుగుతుందని స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. అంతే కాకుండా పటేల్ నగర్ మూడవ లైను నాలుగవ లైను చివర కొంత భూమిని కొంత మంది వ్యక్తులు ఆక్రమించి డాక్యుమెంట్లను సృష్టించి వాటికి మున్సిపాలిటీలో పన్ను కూడా కడుతున్నారు. అలాగే బ్యాంకులో నుండి రుణాలు పొంది, విక్రయాలు జరుపుతు న్నారు. వీరికి తప్పుడు ధృవపత్రాలు పొందటానికి సహకరిస్తున్నటువంటి సబ్ రిజిస్టర్ కార్యాల యంలో ఉన్న అధికారుల పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సామాన్య ప్రజలు అన్ని డాక్యుమెంట్లతో సహా కార్యాలయానికి వెళితే ముప్పు తిప్పలు పెట్టే సిబ్బంది అక్రమార్కులకు మాత్రం ఎలా సాధ్యపడుతుందో అర్థం కానీ పరిస్థితి అనీ ప్రజలు చర్చించుకుంటున్నారు.

# మినుము, వేరుశనగ పంటలను పరిశీలించిన కృషి విజ్ఞాన కేంద్రం సైన్సిస్టులు




రాయల్ జర్నలిజం(వేటపాలెం) పిబ్రవరి 4: మండలంలోని చల్లారెడ్డిపాలెం, అక్కాయిపాలెం, పాపాయిపాలెం రైతు సేవా కేంద్రాలలోని దర్శి కృషి విజ్ఞాన కేంద్రం ఉచితంగా అందించిన మిను ము, వేరుశనగ పంటలను సైన్టిస్టులు డా. జి. రమేష్, టి. వెంకటేశ్వరరెడ్డి మంగళవారం సందర్శిం చారు. అలాగే పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిపారు. శాస్త్రవేత్తలు మినుము పంటలో ఉన్నటు వంటి తెగుళ్లను గమనించి తగిన సస్యరక్షణ చర్యలు రైతులకు అవగాహన కల్పించడం జరి గింది. వేరుశనగలో ఆలస్యంగా వచ్చు ఆకుమచ్చ తెగులు, ఇనుము లోపం ఉందని, రైతులు సరైన సమయంలో సస్యరక్షణ చర్యలు పాటించడం వలన పంటను ఆరోగ్యంగా ఉంచవచ్చని తెలియ చేశారు. మినుము, వేరుశ ̈నగ పంట వేసేముందు జీవన ఎరువు అయినటువంటి ట్రైకోడర్మా విరిడి తో విత్తన శుద్ది చేయడం వలన ముందుగా వచ్చు తెగుళ్ల నుండి పంటను రక్షించ వచ్చని, రైతు సేవ కేంద్రంలో అందు బాటులో ఉందని రైతులు సద్వినియోగం చేసుకో వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమ ంలో మండల వ్యవసా యాధికారి ఐ. కాశీవిశ్వనాథ్, గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహానికి వైసీపీ నాయకులు ఎలా శంకుస్థాపన చేస్తారు ?


## ఊసరవెల్లి రాజకీయాలు చేస్తే సహించం

## చీరాల గడియార స్తంభం రోడ్డును పసుపు నీళ్లతో శుద్ధిచేసి కూటమి నేతలు



రాయల్ జర్నలిజం(చీరాల) పిబ్రవరి 4: చీరాల గడియార స్తంభం సెంటర్లో మంగళవారం టిడిపి నాయకులు ఆందోళన చేపట్టారు. వైసీపీ నాయకులతో కలిసి మాజీ మంత్రి పాలేటి రామారావు గడియార స్తంభం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి సోమవారం రాత్రి శంకుస్థాపన చేయడంపై కూటమి నేతలు అభ్యంతరం తెలిపారు. పసుపు నీళ్లతో ఆ ప్రాంతాన్ని శుద్ధి చేసిన కూటమి నేతలు పాలేటితో పాటు వైసిపి నాయకులు చిత్రపటాలను చించి వేశారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం చంద్రబాబును ఆనాడు ఇష్టానుసారంగా దుర్భాషలాడిన వైసిపి నాయకులు నేడు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి..దండాలు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. అసలు ఎమ్మెల్యేని కాదని, టిడిపి నాయకులను పక్కనపెట్టి మాజీ మంత్రి పాలేటి రామారావు వైసీపీ నాయకులతో ఎన్టీఆర్ చిత్రపటానికి దండలు వేయించడం సిగ్గుమాలిన చర్య అన్నారు. పూటకో పార్టీ మారే పాలేటి రామారావు ఊసరవెల్లి రాజకీయాలు చేస్తే సహించేది లేదని హేచ్చరించారు. విటన్నిటి వెనుక బాపట్ల ఎంపీ హస్తం ఉన్నట్లు తమకు అర్థమవుతుందని చీరాలలో జరు గుతున్న వ్యవహారంపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్థామన్నారు. కార్యక్రమంలో గూడూరు శివరాం ప్రసాద్, కొమ్మనబోయిన రజిని, రత్నబాబు, చంద్ర, బోయిన మోష,కాగితాల ఆంతోని సయ్యద్ బాబు, అహ్మద్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రథసప్తమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



రాయల్ జర్నలిజం(చీరాల) పిబ్రవరి 4: చీరాల మండలం పాత చీరాల గ్రామంలో వేంచేసియున్న సూర్య భగవాన్ ఆలయంలో రథసప్తమి ఘనంగా వేడుకలు జరుగుతున్నాయి. సందర్భంగా చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య రథసప్తమి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చక స్వాములు ఎమ్మెల్యే కి ఆశీర్వచనాలు అందజేశారు. చీరాల, పర్చూరు నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై సూర్య భగవానుడి ని దర్శించుకున్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు పొత్తూరి సుబ్బయ్య, మించాల సాంబశివరావు, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహాప్రస్థానం మహా ప్రభంజనం




రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 4: శ్రీ శ్రీ మహాప్రస్థానం తెలుగు సాహిత్య రంగాన్ని కుదిపివేసింది. తెలుగువారిని కదిలించివేసింది. అందులోని అక్షరాలే కత్తులుగా, ఈటెలుగా మారి, బడబాగ్నిని రగులుస్తాయి. పేదవాళ్ల కన్నీళ్లు తుడుస్తాయి. ఎందరికో స్వాంతన కలిగిస్తాయి. అది భవిష్యత్తుకు మార్గదర్శనం చేస్తుంది.అటువంటి మహాప్రస్థానాన్ని నేటి యువత పఠించి,స్ఫూర్తి పొందడం ఎంతైనా అవసరం. మహాప్రస్థానం 75 వసంతాల సందర్భంగా శ్రీ శ్రీ సాహిత్య నిధి వారి ప్రచురించిన జ్వాలాతోరణం పుస్తకాన్ని మంగళవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు అధ్యక్షత వహించారు. జిల్లా అదనపు ఎస్ పి. టి పి విఠలేశ్వర్ పుస్తకా విష్కరణవిష్కరణ చేశారు. విజయవాడ శ్రీ శ్రీ సాహిత్య అధినేత, కవి సింగంపల్లి అశోక్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సభలో శ్రీ శ్రీ జాతీయ పురస్కార గ్రహీత అడుసుమిల్లి మల్లికార్జున ను అదనపు ఎస్ పి సత్కరించారు. కార్యక్రమంలో ఇంకా చిత్రకారుడు జీవి, ఉపాధ్యాయులు ఎన్ రామకృష్ణ, అధ్యాపకులు అబ్దుల్ కలాం, గురజాల శ్రీనివాస రావు, ఇక్కుర్తి శ్రీనివాస్, పిన్నిబోయిన శ్రీమన్నారాయణ, మానవత కార్యదర్శి ఎం. ప్రసన్నాంజనేయులు, సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# దీపం పథకం -2 పటిష్టంగా అమలు చేయండి: జిల్లా సంయుక్త కలెక్టరు అభిషేక్ కుమార్

పుట్టపర్తి,):దీపం పథకం -2 పటిష్టంగా అమలు చేయండి అని ల్లా సంయుక్త కలెక్టరు అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని కోర్ట్ హాల్ ఛాంబర్ నందు పుట్టపర్తి మండల పరిధిలోని గ్యాస్ ఏజెంట్స్ ప్రతినిధులతో దీపం పథకం-2 సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా అర్హులు అయిన పేద కుటుంబముల వారికి సంవత్సరానికి మూడు (3) గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా పంపిణీ చెయ్యడము జరుగుతున్నది. సదరు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం లొ శ్రీ సత్య సాయి జిల్లాలో ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పొందుతున్న సిలిండర్లకు తాము చెల్లించిన నగదు మూడు రోజుల్లోపు తమ ఖాతాల్లో జమ అవుతున్నాయని లబ్దిదారులు వ్యక్తం చెయ్యడము జరుగుతున్నది. అదేవిధముగా లబ్దిదారులు దీపం-2 ఉచిత గ్యాస్ పథకం కింద చెల్లించాల్సిన అసలు బిల్లుకు అదనంగా రూ.80 నుండి రూ.150వరకు కొన్ని గ్యాస్ ఏజెన్సీల డెలివరీ బాయ్ లు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు వచ్చుచున్నాయిలబ్ధిదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులు రుజువు అయ్యిన యెడల సదరు గ్యాస్ ఏజెన్సీల పై తగు చర్యలు తీసుకోనబడునని మరియు అట్టి ఏజన్సీలను బ్లాక్ లిస్టులో పెట్టి వారి లైసెన్సులను రద్దు చెయ్యడము జరుగుతుందని తెలిపారు కావున ఈ పథకం కింద ఏ ఒక్కరూ ఎటువంటి అదనంగా డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని, ఆ విధముగా కాకుండా లబ్దిదారుల నుండి గ్యాస్ ఏజెన్సీలు అదనంగా డబ్బులు వసూలు చేసినచో కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్ 08555289039 కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చును. మరియు ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయము నందు జరుగు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (ప్రా+జా%) ద్వార కూడా ఫిర్యాదు చెయ్యవచ్చు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# అన్ని ప్రాంతాల్లో విద్యుత్ వీధి దీపాలను ఏర్పాటు చేయండి: కమిషనర్ సూర్య తేజ



నెల్లూరు,నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలను అమర్చి వాటి నిర్వహణను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక 8 వ డివిజన్ పత్తి వారి స్కూల్ మెయిన్ రోడ్డు, కుమ్మరి వీధి, గోండ్ల వీధి, ముకుందా పురం, లక్ష్మీ సాయి నగర్, బివిఎస్ గిర్ల్స్ హై స్కూల్ మెయిన్ రోడ్డు, తడికల బజారు, ఆర్, ఎస్, ఆర్ స్కూల్ పరిసర ప్రాంతాలలో కమిషనర్ మంగళవారం పర్యటించారు.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ, డివిజన్ పరిధిలోని అన్ని వీధుల్లో క్రమం తప్పకుండా డ్రైన్ కాలువల పూడికతీత, సిల్టు ఎత్తివేత పనులను చేపట్టాలని సూచించారు. డ్రైను కాలువలు, రోడ్ల నిర్మాణం అవసరమైన ప్రాంతాలను గుర్తిం చి ప్రణాళికలను సిద్ధం చేయా లని కమిషనర్ సూచించారు. వార్డు సచివాలయ భవనాల ముందు ప్రజలకు తెలిసేలా తప్పనిసరిగా బోర్డులు ఏర్పాటు చేసి సచివాలయం ద్వారా అం దించే పౌర సేవలు, కార్యదర్శుల విధివిధానాలను ప్రదర్శిం చాలని కమిషనర్ ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి తొలి దశగా హెచ్చరించాలని పునరావృత్తం చేస్తే భారీ స్థాయిలో జరిమానాలు విధించాలని కమిషనర్ ఆదేశించారు. డివిజన్ పరిధిలో వీధి కుక్కల నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ప్రతి ఇంటికి సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొనేలా భావన యజమానికి అవగాహన కల్పించాలని కమిషనర్ అధికారులకు కార్యదర్శుల కు,సిబ్బందికి సూచించారు. అనంతరం స్థానిక తడికల బజార్ సమీపంలోని అన్న క్యాంటీన్ ను కమిషనర్ సందర్శించారు. క్యాంటీన్లో ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. ప్రతి ఒక్కరికి టోకెన్ విధానం ద్వారానే ఆహారాన్ని అందించాలని,సమయమునకు అందేలా పర్యవేక్షించాలని నిర్వాహకులకు కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. రామ్ మోహన్ రావు, డిప్యూటీ కమిషనర్ చేన్నుడు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య,ఈ.ఈ. రహంతు జానీ, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, ప్రదీప్ కుమార్ , వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో మౌలిక వసతుల కల్పిస్తాం

## విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్



విజయనగరం,:జిల్లాలో ఉన్న సారిపల్లి లోని పోలీసు శిక్షణ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. శిక్షణ కేంద్రంను, మౌలిక వసతులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ.. సారిపల్లిలోని పోలీసు శిక్షణ కేంద్రంలోఅవసరమైన మౌళిక వసతులను కల్పిస్తామన్నారు. ప్రస్తుతం పోలీసు కానిస్టేబుళ్ళ వృత్తి నైపుణ్యాలను మెరుగుపర్చే శిక్షణకార్యక్రమాలు కొనసాగుతు న్నాయ న్నారు. పోలీసు శిక్షణ కేంద్రంలోని తరగతి గదులను, కార్యాలయం, వంట గది, డైనింగు హాలు, స్టోరు రూం, వాష్ రూం లను, స్నానపు గదులను, మినరల్ వాటర్ ప్లాంట్, లైబ్రరీ, పరేడ్ గ్రౌండు,ఫైరి ంగు రేంజ్ లను జిల్లా ఎస్పీ పరిశీలి ంచారు. శిక్షణ కేంద్రం ప్రారంభ ంలో కల్పించిన మౌళిక వసతు లను పరిశీలించి, వాటికి అదన ంగా శిక్షణకు అవస రమైన వసతు లను కల్పించేందుకు చర్యలు చేపడతామ న్నారు. శిక్షణ కేంద్రంలో మంచాలు, పరుపులు, క్రీడా సామగ్రి, టేబుల్స్, కంప్యూటర్లు, ఫ్యానుల పని తీరును డిటిసి అధికారులను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ కేంద్రంలో సుమారు 200 మంది పోలీసు కానిస్టేబుళ్ళు శిక్షణ పొందేందుకు అవస రమైన నిర్మాణాలను గతంలోనే చేపట్టిన ట్లుగా అధికారులు జిల్లా ఎస్పీకి వివరించారు. శిక్షణ కేంద్రంలో ప్రధానంగా మంచినీటి సమస్య ఉన్నట్లుగా అధికారులు జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకొని రాగా, శిక్షణ కేంద్రంకు అవసరమైన మంచి నీటి వసతినికల్పిం చేందుకు మున్సిపల్ అధికారులతోను ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడి, చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట ఎస్పీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ, డిటిసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అర్హత కలిగిన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- రూ. 5 లక్షలు రుణం మంజూరు చేయాలి
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ డిమాండ్
- 370 ఇళ్ల దరఖాస్తులు 18 వార్డు సచివాలయం లో అందజేత



రాజమహేంద్రవరం: గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలు పంపిణీ కు కేబినెట్ ఆమోదం తెలిపిందని అందులో భాగంగా అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చెంచు కాలనీ , శింహాచలం నగర్ వార్డుల లో పేద ప్రజలు ఇంటి స్థలాల అర్జీలను శించలం నగర్ 18 వ వార్డు సచివాలయంలో అందచేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అక్కినేని వనజ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా పేదవాళ్లకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. పేదలు పట్టణ ప్రాంతంలో సొంత ఇళ్లు లేక అద్దె ఇళ్లలో నివసిస్తూ తీవ్ర వ్యవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం ఇప్పటికే అధిక ధరల భారాలతో ఇబ్బంది పడుతున్న పేదలు ఇంటి అద్దెలు చెల్లించలేక దుర్భర జీవితం గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత ఎన్నికల ముందు మాజీ ఎంపీ భరత్ వందలాది మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారని కానీ స్థలం చూపించలేదని వారందరికీ స్థలాలు ఇవ్వాలని వనజ డిమాండ్ చేశారు అనంతరం సారంగధర మెట్ట నుండి క్వారీ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు నగర కార్యదర్శి వి కొండలరావు,సహాయ కార్యదర్శి సప్ప రమణ ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి చింతల పూడి సునీల్, సీపీఐ టౌన్ కమిటీ సభ్యులు టి నాగేశ్వరరావు, పి లావణ్య, ఏ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి త్రిమూర్తులు కొండవతి, వెంకటలక్ష్మి , బేగం తదితరులు పాల్గొన్నారు.

# విఐపిల భద్రతలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి

## విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్




విజయనగరం ముఖ్య వ్యక్తుల భద్రత విధులను నిర్వహించే పి.ఎస్.ఓ.ల ఫైరింగు ప్రాక్టీసును పర్యవేక్షించారు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్. వివిధ ఆయుధాలతో ఫైరింగు చేసి, టార్గెట్స్ ను చేధించి, నైపుణ్యాన్ని ప్రదర్శించారు జిల్లా ఎస్పీ. విజయనగరం జిల్లా సారిపల్లి లోని పోలీసు శిక్షణ కేంద్రంలో గల ఫైరింగు రేంజ్లో వివిధ ఆయుధాలనువినియోగిస్తూ ముఖ్య వ్యక్తుల భద్రత విధులు నిర్వహించే పి.ఎస్.ఓ.లు ఫైరింగు ప్రాక్టీసును జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మంగళవారం పర్యవేక్షించారు. ఈ



సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ.. ముఖ్య వ్యక్తుల (విఐపి) భద్రత విధుల నిర్వహణలోఅనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. భద్రత విధుల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం తగదని, ముఖ్య వ్యక్తులను కలిసేందుకు వచ్చే వ్యక్తులను నిత్యం గమనించాలన్నారు. ముఖ్య వ్యక్తుల భద్రత విధులు నిర్వహించే పి.ఎస్.ఓ.లకు మూడు రోజులపాటు నిర్వహించిన రిఫ్రెషర్ కోర్సులో ముఖ్య వ్యక్తుల భద్రతకు వారు నిర్వహించే విధులు పట్ల,చేపట్టాల్సిన చర్యలు పట్ల, శారీరక దారుఢ్యం మెరుగు పర్చుకొనుటలో శిక్షణ ఇచ్చామన్నారు. అనంతరం, జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో ఫైరింగు నిర్వహించి, వారి నైపుణ్యాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ స్వయంగా పర్యవేక్షించారు. అనంతరం, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కూడా ఫైరింగు ప్రాక్టీసులో పాల్గొని, వివిధ ఆయుధాలతో ఫైరింగుప్రాక్టీసు చేసారు. ఏకే 47, ఎం.పి. 5 కే ఎ3 సబ్ మెషిన్ గన్, గ్లాక్ 17 ఆస్ట్రియా, గ్లాక్ 19ఎక్స్ యు.ఎస్.ఎ. మరియుమసాడ పిస్టల్స్ 10 మీటర్లు, 15 మీటర్లు, 25 మీటర్ల మరియు 100మీటర్ల దూరం నుండి స్టాండింగు, నీలింగుపొజిషన్లో ఫైరింగు చేసి, టార్గెట్స్ ను చేధించి, తన ఫైరింగు నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఆర్ అదనపు ఎస్పీ జి. నాగేశ్వరరావు, ఎస్బీ సిఐలు ఎ.వి. లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి,ఆర్ఐ సెక్యూరిటీ టి. శ్రీనివాసరావు, ఆర్.ఎస్.ఐ. టి.రామారావు, ఆర్మర్, ఫైరింగు సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

# వి.ఎం.ఆర్.డి.ఏ ద్వారా నగరం లో పలు అభివృద్ధి కార్యక్రమాలు

## జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్



విజయనగరం, విజయనగరం కార్పొరేషన్ పరిధిలో పలు రహదారులు పార్కు ల అభివృద్ధిని విశాఖపట్నం మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ అయిన వి.ఎం.ఆర్.డి.ఏ ద్వారా చేపట్టడానికి ప్రతిపాదనలు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబెడ్కర్ తెలిపారు. మంగళవారం ఆయన ఛాంబర్ లో వి.ఎం.ఆర్.డి.ఏ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ , జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ తో చర్చించారు. స్థానిక ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ నుండి ధర్మపురి, ఐనాడా వరకు , జె.ఎన్.టి.యు మెడికల్ కాలేజ్ రోడ్లను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే రింగ్ రోడ్డు వద్ద పి.ఎస్ ఆర్ పార్కు, అయ్యన్నపేట వద్ద పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆనందగజపతి ఆడిటోరియం ఆధునీకరణ, ఆడిటోరియం వద్ద డిజిటల్ లైబ్రరీ, స్టడీ సెంటర్, కమర్షియల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, కె.ఆర్.ఆర్.సి డిప్యూటీ కలెక్టర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో పేదలకు శుభవార్త.. ఆ డబ్బుల్ని ప్రభుత్వమే చెల్లిస్తుంది



అమరావతి : కూటమి ప్రభుత్వం పేద, మధ్యతరగతి వారికి భారీ ఊరట కలిగించింది. గత ప్రభుత్వం ఇళ్లు ఇవ్వకుండా లబ్ధిదారుల పేరిట తీసుకున్న రుణాన్ని కూటమి ప్రభుత్వం చెల్లిస్తుందని టిడ్కో ఛైర్మన్ అజయ్‌కుమార్ తెలిపారు. రూ.4,500 కోట్ల హడ్కో రుణం కూడా మంజూరైందని.. ఈ ఏడాది జూన్ నాటికి కొన్ని ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగిస్తామని అజయ్‌కుమార్ తెలిపారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదలకు తీపికబురు చెప్పింది.. టిడ్కో ఇళ్లకు సంబంధించిన బ్యాంకు రుణ వాయిదాలపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ బ్యాంకు రుణాలను ప్రభుత్వమే చెల్లిస్తుందని టిడ్కో ఛైర్మన్ అజయ్‌కుమార్ తెలిపారు. ఆయన తిరుపతి జిల్లా వెంటగిరిలోని టిడ్కో ఇళ్లను పరిశీలించారు.. అక్కడ లబ్ధిదారులతో మాట్లాడారు. 2024 డిసెంబరు నెలాఖరు వరకు.. టిడ్కో లబ్ధిదారులు చెల్లించాల్సిన బ్యాంకు రుణ వాయిదాలను ప్రభుత్వం చెల్లిస్తుందని అజయ్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వం దీని కోసం రూ.1,045 కోట్లు కేటాయించిందని చెప్పారు.గత ప్రభుత్వం చేసిన దుర్మార్గపు ఆలోచనల వల్ల రాష్ట్రవ్యాప్తంగా 365, 430 చదరపు అడుగుల టిడ్కో ఇళ్లను అసంపూర్తిగా ఉన్నాయన్నారు అజయ్‌కుమార్. ఈ ఇళ్లను ఈ ఏడాదిలో పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేస్తామని చెప్పారు. ప్రభుత్వం ఈ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసేందుకు హడ్కో ద్వారా రూ.4,500 కోట్ల రుణం తీసుకుంటుందని.. ఈ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తుందని తెలిపారు.గత ప్రభుత్వం ఇళ్లు ఇవ్వకుండా లబ్ధిదారుల పేరుతో బ్యాంకు రుణాలు కూడా తీసుకుంది అన్నారు. వాయిదాలు కట్టే విషయంలో బ్యాంకులతో మాట్లాడి వెసులుబాటు కల్పిస్తామన్నారు. అంతేకాదు గత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా టిడ్కో ఇళ్ల కోసం స్థలాలు ఇచ్చిన రైతులకు డబ్బులు చెల్లించలేదన్నారు. వారికి కూడా విడతల వారీగా డబ్బులు చెల్లిస్తామని.. కాంట్రాక్టర్లకు కూడా బకాయి డబ్బులు చెల్లిస్తామని తెలిపారు. ఇటీవల టిడ్కో ఇళ్ల పనులకు హడ్కో సాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించింది. ఈ మేరకు హడ్కో టిడ్కో ఇళ్ల నిర్మాణం కోసం మరో రూ.4,400 కోట్లు విడుదల చేయనుంది.మరోవైపు టిడ్కో ఇళ్ల లబ్ధిదారులు, గుత్తేదారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ నెలాఖరులోగా చేసిన పనులకు సంబంధించి సీఎఫ్ఎంఎస్ పోర్టల్‌లో బిల్లులు నమోదు చేయాలని టిడ్కో అధికారుల్ని ఆదేశించింది ప్రభుత్వం. ఈ మేరకు ఎంబుక్‌లు పట్టుకొని కాంట్రాక్టర్ల సమక్షంలో బిల్లులు అప్‌లోడ్ చేస్తున్నారు. మరోవైపు టిడ్కో ఇళ్లను ఈ నెల 1న ప్రారంభించాలని ప్లాన్ చేశారు.. కానీ ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా వాయిదా వేశారు.. త్వరలోనే అంశంపై క్లారిటీ రానుంది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం వేగవంతం చేసింది. హడ్కో రుణం రాగానే ఈ పనుల్ని మరింత స్పీడ్ అందుకోనున్నాయి.

# ఎమ్మెల్సీ సుబ్రహ్మణ్యం కిడ్నాప్ ఎపిసోడ్‌లో ట్విస్ట్..!



అమరావతి : ఏపీ రాజకీయాల్లో ఎమ్మెల్సీ కిడ్నాప్ అంశం కలకలం రేపింది. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యంను కిడ్నాప్ చేశారంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో ఆయన ఎక్కడున్నారో క్లారిటీ వచ్చింది.. ఆయన స్వయంగా ఓ వీడియోను విడుదల చేశారు. తాను కిడ్నాప్ అయ్యానంటూ వస్తున్న వదంతులపై స్పందించారు. తనను ఎవరూ కిడ్నాప్ చేయలేదని..అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరానని.. తన గురించి ఎవరూ కంగారు పడాల్సిన అవసరం లేదన్నారు సిపాయి సుబ్రహ్మణ్యం. ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్సీ కిడ్నాప్ అంటూ ప్రచారం జరిగింది. సోమవారం రాత్రి నుంచి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం కనపడటం లేదని.. ఆయన్ను టీడీపీ కిడ్నాప్ చేసిందని వైఎస్సార్‌సీపీ ఆరోపించింది. డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం ఆచూకీ తెలియడం లేదని.. ఆయన ఫోన్‌లో అందుబాటులో లేరని వైఎస్సార్‌సీపీ నేతలు నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. కిడ్నాప్ వ్యవహారం హాట్‌టాపిక్ కావడంతో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం స్పందించారు. 'నన్ను ఎవరూ కిడ్నాప్ చేయలేదు.. అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరాను.. డాక్టర్ డిశ్చార్ చేయగానే తిరుపతికి వస్తాను, కిడ్నాప్ చేశారని వదంతులు సృష్టించొద్దు' అని ఎమ్మెల్సీ కోరారు.మూడు రోజులుగా తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నిక అందరిలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఆదివారం రాత్రి నుంచి తిరుపతిలో హైడ్రామా నడుస్తోంది. వాస్తవానికి సోమవారం ఎన్నిక జరగాల్సి ఉండగా.. ఎస్వీయూ సెనేట్ హాల్లో ఏర్పాట్లు చేశారు. తిరుపతి కార్పొరేషన్‌లో 47 మంది కార్పొరేటర్లు, 3 ఎక్స్‌అఫిషియో సభ్యులు ఉన్నారు. 22 మంది మాత్రమే ఎన్నికకు హాజరు కావడంతో.. 50 శాతం కోరం లేకపోవడంతో ఎన్నికను నేటికి వాయిదా వేశారు అధికారులు. ఇవాళ డిప్యూటీ మేయర్ ఎన్నికలో ఏం జరగబోతోందనని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీని కిడ్నాప్ చేశారని వైఎస్సార్‌సీపీ ఆరోపించింది. ఇవాళ తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ సెనెట్ హాల్‌లో డిప్యూటి మేయర్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. వైఎస్సార్‌సీపీ, టీడీపీ కార్పొరేటర్లు సెనెట్ హాల్‌కు చేరుకున్నారు.తిరుపతిలో మొత్తం 50 డివిజన్‌లలో 46 మంది వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అయితే 35వ డివిజన్ నుంచి టీడీపీ నుంచి ఒకే ఒక అభ్యర్థి మునికృష్ణ గెలిచారు. 24వ డివిజన్‌కు సంబంధించి వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ హనుమంత్ నాయక్ అనారోగ్యంతో చనిపోగా.. 4వ డివిజన్‌కు భూమన అభినయ్ రెడ్డి రాజీనామా చేశారు. ఈ రెండు డివిజన్ స్థానాలకు ఖాళీ ఏర్పడటంతో.. ఒక డివిజన్‌కు కోర్టు ఆదేశాలతో ఎన్నికలు ఆగిపోయాయి. అయితే కూటమికి 22మంది కార్పొరేటర్లు ఉన్నారని చెబుతున్నారు.. అయితే డిప్యూటీ మేయర్ పదవి దక్కాలంటే 25 ఓట్లు అవసరం.. దీంతో ఎన్నిక ఆసక్తికరంగా మారింది.

# ఏపీలో పింఛన్లు తీసుకునే వారికి ఈ కొత్త రూల్ వర్తిస్తుంది.. తెలుసుకోండి, మార్చి నుంచి పక్కా!



అమరావతి : రాష్ట్రంలో ప్రభుత్వ పథకాల పక్కా అమలుకు నిరంతర అభిప్రాయ సేకరణ. లబ్ధిదారుల నుంచి సేకరించిన సర్వే ఫలితాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. పథకాల అమలులో ఏ స్థాయిలో కూడా సిబ్బంది, ఉద్యోగుల అలసత్వం కనిపించకూడదు అన్నారు. ఈ మేరకు ప్రతి నెల పింఛన్ పంపిణీకి సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రతి నెల ఈ కొత్త రూల్ వర్తించనుంది.. సచివాలయ ఉద్యోగుల్ని ఇబ్బంది పెట్టొద్దని చంద్రబాబు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో పింఛన్‌లు తీసుకునేవారికి ముఖ్యగమనిక.. పింఛన్‌ల పంపిణీకి సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్‌ల పంపిణీ చేస్తున్నారని.. అయితే ఉదయం 5, 6 గంటలకే పింఛన్ పంపిణీ చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. సచివాలయాల ఉద్యోగుల్ని ఇబ్బంది పెట్టొద్దని.. మరీ ఉదయం 5, 6 గంటలకే వెళ్లి పింఛన్‌లు పంపిణీ చేయాల్సిన అవసరం లేదని ఊరట కల్పించారు. ఉదయం 7 గంటలకు పింఛన్ల పంపిణీ మొదలుపెట్టాలని.. ప్రతి నెల ఒకటో తేదీన 7 గంటలకు పింఛన్ పంపిణీ మొదలుపెట్టి, సాయంత్రం 6లోగా పూర్తి చేయాలని సూచించారు.సచివాలయ ఉద్యోగుల్ని అనవసర నిబంధనలతో ఇబ్బంది పెట్టొద్దన్నారు చంద్రబాబు. ఇంటి దగ్గరే పింఛను విధానం పక్కాగా అమలు చేయాలని.. ఒకవేళ పొలంలో, ఆసుపత్రిలో, ఇతర ప్రాంతాల్లో పంపిణీ చేసినట్లు తేలితే కారణాలను విశ్లేషించాలన్నారు. ప్రజలకు ఎలాంటి అభ్యంతరం లేకపోతే ఇలాంటి చోట్ల పంపిణీకి వెసులు బాటు కల్పించాలని సూచించారు చంద్రబాబు. పింఛను పంపిణీ విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు...లబ్ధిదారులతో గౌరవంగా, సౌకర్యవంతంగా వ్యవహరించాలని సూచించారు. పింఛన్ తీసుకునేవారు కూడా ఈ విషయాన్ని గమనించాలని సూచిం చారు. ప్రతి నెల 1వ తేదీన పింఛన్ పంపిణీ చేస్తుండగా.. ఉదయం 5, 6 గంటలకు ప్రారంభిస్తున్నారు. కొందరు ఉద్యోగులు ఆలస్యంగా వస్తున్నారనే కారణంతో షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నారు. దీంతో చంద్రబాబు స్పందించి ఊరట కల్పించారు. అలాగే ఉదయం 5, 6 గంటలకు పింఛన్ తీసుకునేవారు కూడా నిద్ర లేవాల్సిన పరిస్థితి.. పింఛన్ తీసుకునేవారు పెద్ద వయసు కావడంతో వారికి కూడా ఊరట దక్కిందని చెప్పాలి.రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమలుపైనా చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాల ఎవరైనా లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తే వారితో నేరుగా మాట్లాడి కారణాలపై విశ్లేషించుకోవాల న్నారు. ఒకవేళ వ్యక్తులు, వ్యవస్థలో లోపాల వల్ల సమస్య ఉన్నట్లు తేలితే వెంటనే సరిదిద్ది, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పథకాలు, అమలు విషయంలో ఎక్కడా అలసత్వం, అవినీతి, నిర్లక్ష్యానికి అవకాశం ఇవ్వొద్దని.. ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాలను బట్టి అవసరమైన మార్పులతో పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు. అలాగే గ్యాస్ సిలిండర్ల పథకానికి సంబంధించి.. గ్యాస్ పంపిణీలో అవినీతి జరిగితే గ్యాస్ ఏజెన్సీలను బాధ్యుల్ని చేయాలని కూడా అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రభఉత్వం ఐవీఆర్ఎస్, క్యూఆర్ కోడ్ స్కానింగ్ సహా వివిధ రూపాల్లో సర్వే నిర్వహిస్తోంది. పింఛన్లు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో సేవలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం, ఎరువుల పంపిణీ, అన్న క్యాంటీన్ల పనితీరు వంటి అంశాలపై నివేదికలు రూపొందించగా చంద్రబాబు సమీక్ష చేశారు. వ్యవసాయం, పురుగుల మందులకు సంబంధించి కీలక సూచనలు చేశారు. రైతులు కొత్త సాగు పద్ధతుల వైపు మళ్లేలా ప్రోత్సహించాలి అన్నారు. పురుగుల మందుల వాడకం వీలైనంత వరకు తగ్గించాలని.. డ్రోన్ల ద్వారా ద్రవ రూపంలో ఎరువులు, పురుగుమందులు పిచికారీ చేస్తే తక్కువ మొత్తంతోనే సాగు చేయొచ్చు అన్నారు.. రైతులకు ఇబ్బంది ఉండదన్నారు.

# బడ్జెట్‌లో కీలక ప్రకటన.. ఫిక్స్‌డ్ డిపాజిట్లు రూ.45 వేల కోట్లు పైకి!



అమరావతి :బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసే వారికి కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. బ్యాంక్ డిపాజిట్లపై పన్ను మినహాయింపు పరిమితిని పెంచింది. ఈసారి జనరల్ కస్టమర్లకే పన్ను పరిమితి పెంచడంతో డిపాజిట్లు చేసే వారి సంఖ్య భారీగా పెరగనుంది. ఈ మేరకు రూ.45 వేల కోట్లు డిపాజిట్లు రానున్నాయి. ఆ వివరాలు తెలుసుకుందాం. వార్షిక బడ్జెట్ 2025-26లో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 60 ఏళ్లలోపు వయసు వారికి పన్ను మినహాయింపు పరిమితిని పెంచుతున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. పన్ను మినహాయింపు తదితర చర్యల వల్ల బ్యాంక్ డిపాజిట్లు రూ.42 వేల నుంచి రూ.45 వేల కోట్ల మేర పెరుగుతా యని, దీంతో బ్యాంకుల రుణ సామర్థ్యం బలోపేతమ వుతుందని ఆర్థిక సేవల కార్యదర్శి ఎం.నాగరాజు అంచనా వేశారు. ఓవైపు కొత్త పన్ను విధానంలో వ్యక్తిగత ఆదాయపు పన్ను పరిమితని రూ.12 లక్షలకు పెంచడంతో పాటు పొదుపు పథకాలపై పన్ను మినహాయింపులు పెంచడం గమనార్హం.సీనియర్ సిటిజన్ సేవింగ్స్ డిపాజిట్లపై పొందే వడ్డీపై టీడీఎస్ పరిమితిని పెంచడం, అద్దె ద్వారా వచ్చే ఆదాయంపై టీడీఎస్ పరిమితిని రూ.2 లక్షల నుంచి ఏకంగా రూ.6 లక్షలకు పెంచారు. దీంతో వేతన జీవులు, సీనియర్ సిటిజన్లు, పన్ను చెల్లింపుదారులు అధిక పొదుపు దిశగా అడుగులు వేయొచ్చని నాగరాజు అంచనా వేశారు. ఇది కాస్త డిపాజిట్లు పెరిగేందుకు దోహదం చేస్తుందని చెప్పారు.'పన్ను మినహాయింపుల వల్ల ఖజానాకు రూ.1 లక్ష కోట్ల మేర ఆదాయం తగ్గుతుందని అంచనా. ఇందులో కనీసం రూ.20 వేల కోట్లు బ్యాంకులకు వెనక్కి వస్తాయని భావిస్తున్నాం. పన్నుల రూపంలో మిగిలే మొత్తంలో ప్రతి ఒక్కరు ఎంతో కొంత ఖర్చు చేస్తారు. కొంత మంది స్థిర ఆదాయం కోసం బ్యాంకు డిపాజిట్లు చేసేందుకు మొగ్గు చూపుతారు. ఈ క్రమంలో బ్యాంక్ డిపాజిట్లు రూ.42-45 వేల కోట్ల వరకు పెరగొచ్చు. దీని ఫలితంగా బ్యాంకుల్లో ద్రవ్య లభ్యత పెరుగుతుంది. దీంతో మరిన్ని రుణాలు ఇచ్చేందుకు వీలు పడుతుంది.' అని ఆర్థిక సేవల కార్యదర్శి ఎం.నాగరాజు అభిప్రాయపడ్డారు.అలాగే ఇన్సూరెన్స్ సెక్టార్‌లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పరిమితిని 100 శాతానికి పెంచుతున్నట్లు బడ్జెట్లో ప్రతిపాదించారు. దీనికి సంబంధించిన ముసాయిదా బిల్లును కేంద్ర మంత్రి మండలి అనుమతి కోసం త్వరలోనే ఆర్థిక శాఖ పంపనుందని ఫైనాన్షియల్ సర్వీసెస్ సెక్రెటరీ నాగరాజు తెలిపారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశా ల్లోనే ఈ బిల్లును ప్రవేశపెట్టాలని డీఎఫ్ఎస్ ఉద్దేశమన్నారు. ప్రస్తుతం బీమా రంగంలో ఎఫ్‌డీఐ పరిమితి 74 శాతంగా ఉంది. ఇప్పటి వరకు రూ.82 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి.

# టీటీడీ సంచలన నిర్ణయం.. ఆ కేసు నుంచి సుబ్రహ్మణ్య స్వామి తొలగింపు



అమరావతి :గత ప్రభుత్వ హయాంలో టీటీడీ ఓ దినపత్రికపై పరువు నష్టం కేసు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో లాయర్‌గా మాజీ ఎంపీ సుబ్రహ్మణ్య స్వామి ఉన్నారు. అయితే ఆయన్ను లాయర్‌గా తొలగిస్తూ టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. ఆయన స్థానంలో టీటీడీ స్టాండింగ్ కౌన్సిల్‌కు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు తిరుపతి కోర్టులో టీటీడీ తరఫున వకాల్తా కూడా దాఖలు చేశారు.టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది.. గత ప్రభుత్వంలో ఓ దినపత్రిక (న్యూస్ పేపర్)పై దాఖలు చేసిన పరువు నష్టం కేసులో టీటీడీ తరఫున లాయర్‌గా మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామిని నియమించింది. అయితే ఈ కేసు నుంచి మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామిని టీటీడీ లాయర్‌గా తొలగించింది. ఈ పరువు నష్టం కేసును టీటీడీ స్టాండింగ్ కౌన్సిల్‌కు అప్పగిస్తూ నిర్ణయం తీసుకోగా.. తిరుపతి కోర్టులో టీటీడీ తరఫున స్టాండింగ్ కౌన్సిల్ జయచంద్ర వకాల్తా దాఖలు చేశారు.గత ప్రభుత్వ హయాంలో 2019 నవంబర్‌లో టీటీడీ ఆన్‌లైన్ పంచాంగంలో ఏసయ్య అన్న పదం పేర్కొన్నారని ఆ దినపత్రిక ఓ వార్తను ప్రచురించింది. ఆ తర్వాత మరికొన్ని న్యూస్ చానెళ్లు ప్రసారం చేశాయనే వాదనలు ఉన్నాయి. ఈ మేరకు టీటీడీ 2021లో ఆ దినపత్రికపై ఏకంగా రూ. వంద కోట్లకు కోర్టులో పరువు నష్టం దావా వేసింది. ఈ కేసును తిరుపతిలోని పదవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో ఓఎస్ నంబరు 44-2021 పేరిట నమోదైన సంగతి తెలిసిందే. అయితే ఈ కేసులో లాయర్‌గా మాజీ ఎంపీ సుబ్రహ్మణ్య స్వామిని టీటీడీ నియమించిన సంగతి తెలిసిందే.సుబ్రహ్మణ్య స్వామి స్వతహాగా లాయర్ కాదు.. అయినా సరే అడ్వొకేట్ యాక్ట్ సెక్షన్ 32ను ఆధారంగా వాదనలు వినిపిస్తున్నారు. ఈ కేసు వాయిదాల కోసం సుబ్రహ్మణ్యం విమానంలో ఢిల్లీ నుంచి వచ్చేవారు. ఈ క్రమంలో టీటీడీకి బలమైన న్యాయ విభాగం ఉంది.. ఫీజు చెల్లించి లాయర్లను నియమించుకోవచ్చు. కానీ లాయర్‌గా సుబ్రహ్మణ్య స్వామిని నియమించడం అప్పుడే చర్చనీయాంశమైంది. సుబ్రహ్మణ్య స్వామికి భారీ ఫీజు చెల్లించాల్సి ఉండడం వల్ల ఆర్థిక భారం పడుతుందన్న ఆలోచనతో టీటీడీ ఈ నిర్ణయం తీసుకుంది. సుబ్రహ్మణ్య స్వామిని లాయర్‌గా తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది టీటీడీ. ఈ కేసులో ప్రతి వాయిదాకు సుబ్రహ్మణ్య స్వామి విమానంలో వస్తున్నారు. ఆ ఖర్చులు ఎవరు భరించారో ఇంకా తేలక.. ఆర్థిక భారాన్ని తప్పించుకోవడానికి స్వామిని టీటీడీ తప్పిస్తూ నిర్ణయం తీసుకుంది.

# యాక్సిడెంట్‌లో ఒకరు.. గుండెపోటుతో మరొకరు.. ఇద్దరు ఎస్సైలు మృతి




హైదరాబాద్: తెలంగాణ పోలీస్ శాఖలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. జగిత్యాల జిల్లాలో జరిగిన యాక్సిడెంట్‌లో మహిళా ఎస్సై శ్వేత కన్నుమూశారు. ఆదిలాబాద్ జిల్లా జన్నారం అదనపు ఎస్ఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న తానాజీ ప్రాణాలు కోల్పోయారు. దీంతో వారి వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం అలముకుంది.తెలంగాణ పోలీస్ శాఖలో విషాదం చోటు చేసుకుంది. యాక్సిడెంట్‌లో ఒకరు.. గుండెపోటుతో మరొకరు ఇలా ఇద్దరు ఎస్సైలు ప్రాణాలు కోల్పోయారు. రెండు వేర్వేరు చోట్ల జరిగిన ఘటనలో మృతి చెందారు. వివరాల్లోకి వెళితే.. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వాకోడూరు ఇవాళ ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. కారు, ద్విచక్రవాహనం ఢీకొన్న ప్రమాదంలో మహిళా ఎస్సై ప్రాణాలు కోల్పోయింది. జగిత్యాల జిల్లా పోలీస్ డీసీఆర్‌బీలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్వేతతో పాటు ద్విచక్రవాహనంపై ఉన్న వాహనదారుడు తీవ్ర గాయాలతో మృతి చెందారు.ఎస్ఐ శ్వేత ధర్మారం నుంచి జగిత్యాలకు కారులో వెళ్తుండగా.. ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. కారు అతి వేగంగా ఉండటంతో ప్రమాదం తర్వాత రోడ్డు పక్కకు దూసుకెళ్లి ఓ చెట్టును ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలతో ఎస్సై శ్వేత స్పాట్‌లోనే కన్నుమూసింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఇద్దరి మృతదేహాలను జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. శ్వేత గతంలో కోరుట్ల, వెల్గటూరు, కథలాపూర్, పెగడపల్లి ఎస్ఐగా విధులు నిర్వహించారు. దీంతో ఆయా స్టేషన్లలో విషాదం నెలకొంది. ఆమెతో పని చేసిన సహచర పోలీసులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

**ఘోర రోడ్డు ప్రమాదం.. మహిళా ఎస్ఐ స్పాట్‌లోనే కన్నుమూత**

ఇక ఆదిలాబాద్ జిల్లా జన్నారం మండల అదనపు ఎస్ఐ రాథోడ్ తానాజీ నాయక్ హార్ట్ ఎటాక్‌తో కన్నుమూశాడు. ఇవాళ ఉదయం నిద్రలోనే ఆయన గుండెపోటుకు గురయ్యాడు. స్టేషన్ క్వార్టర్స్‌లో ఉంటున్న తానాజీ.. ఛాతీలో నొప్పి వస్తోందని హోంగార్డుకు ఫోన్ చేసి చెప్పాడు. హోంగార్డు వెంటనే అక్కడకు చేరుకొని ఆయన్ను సమీపంలోని ఆసుపత్రికి తరలించాడు. అయితే అప్పటికే తానాజీ మృతి చెందినట్లు వెల్లడించారు. తానాజీ నాయక్ సొంత గ్రామం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం ఏంద గ్రామం. తానాజీ మృతి పట్ల లక్షెట్టిపేట సీఐ నరేందర్, జన్నారం ఎస్ఐ రాజవర్ధన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాగా, మరో 10 నెలల్లో తానాజీ రిటైర్మెంట్ కావాల్సి ఉంది. ఇంతలోనే అతను ప్రాణాలు కోల్పోవటంతో వారి కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది.

# మాజీ సీఎం కేసీఆర్‌కు ప్రధాని మోదీ సంతాప లేఖ.. ఏం జరిగిందంటే..?



హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ బీఆర్ ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. ఇటీవల కేసీఆర్ సోదరి సకల మ్మ మృతి చెందగా.. ఈ మేరకు సంతాప లేఖను పంపి ం చారు. సోదరి మృతి బాధ నుంచి త్వరగా కోలకోవాలని ఆకాంక్షించారు. కేసీఆర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. ఇటీవల కేసీఆర్ సోదరి చీటి సకలమ్మ మృతి చెందగా.. మోదీ సంతాపాన్ని ప్రకటించారు. ఈ మేరకు లేఖ రాసిన ప్రధాని మోదీ.. కేసీఆర్ కుటుంబానికి సానుభూతిని ప్రకటించారు. సోదరి సకలమ్మ మరణానికి తాను చింతిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. ఆమె కుటుంబానికి, మీకు సానుభూతి తెలుపుతున్నానని మోదీ కేసీఆర్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. సోదరి జ్ఞాపకాలు మీ నుంచి ఎన్నటికీ దూరం కావని అన్నారు. ఆ బాధ నుంచి త్వరగా కోలుకుని ప్రజాసేవలో నిమగ్నమవ్వాలని లేఖలో ఆకాంక్షించారు. ప్రధాని మోదీ లేఖ రాసిన విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ ట్విట్టర్ ఎక్స్‌లో జత చేశారు.కాగా, కేసీఆర్ సోదరి చీటి సకలమ్మ (82) జనవరి 24న రాత్రి రాత్రి కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె.. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ కన్నుమూశారు. కేసీఆర్‌కు సకలమ్మ 5వ సోదరి. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పెదిర ఆమె స్వగ్రామం. భర్త హన్మంతరావు కొన్నేళ్ల క్రితమే మృతిచెందారు. సకలమ్మకు ముగ్గురు కుమారులు. ప్రతి రాఖీపండగ నాడు ఆమె తన సోదరుడు కేసీఆర్‌కు రాఖీ కట్టేది. సకలమ్మ మృతి వార్త తెలుసుకున్న కేసీఆర్.. తన చేతికి రాఖీ కట్టే విషయాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురయ్యారు. ఆ తర్వాతి రోజు జరిగిన అంత్యక్రి యల్లో పాల్గొని అక్కకు నివాళి అర్పించారు.శాసన సభ, మండలిలో పార్టీ విప్‌లను ప్రకటించిన బీఆర్ఎస్శాసన సభ, శాసన మండలిలలో బీఆర్ఎస్ పార్టీ విప్‌లను పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ విప్‌గా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, మండలిలో బీఆర్ఎస్ పార్టీ విప్‌గా మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్‌ను నియమిస్తూ తాజాగా ఆదేశాలిచ్చారు. కేసీఆర్ ప్రస్తుతం శాసన సభలో బీఆర్ఎస్ పక్ష నేతగా, ప్రతిపక్ష నేతగా వ్యవహరిస్తున్నారు. శాసన మండలి మాజీ స్పీకర్ మధుసూధన చారి పక్ష నేతగా కొనసాగుతున్నారు.

# ఈ పాలు తాగితే నేరుగా ఆస్పత్రి బెడ్ ఎక్కడమే.. జాగ్రత్తగా ఉండండి, ఈ విషయం తెలుసుకోండి



అమరావతి :అనంతపురం జిల్లా రాప్తాడు సమీపంలో విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేశారు. ఓ పాల తయారీ కేంద్రంలో సోదాలు జరిపారు.. అక్కడ కొన్ని మిశ్రమాలను స్వాధీనం చేసుకున్నారు. పాలల్లో చిక్కదనం కోసం ఈ మిశ్రమాలను కలుపుతున్నట్లు గుర్తించారు. పామాయిల్, ఉప్పు, మాల్టోడెక్స్టిన్ పౌడర్‌ను నీటిలో కలిపి.. వాటిని పాలల్లో కలుపుతున్నట్లు గుర్తించారు. ఈ పాలు తాగే వారికి ఆరోగ్య సమస్యలు వస్తాయని చెబుతున్నారు విజిలెన్స్ అధికారులు.మీరు రోజూ ఉపయోగించే పాలు శ్రేష్టమైనవేనా.. కల్తీ లేని పాలు తాగుతున్నారా.. లేదనే చెప్పాలి. పాలల్లో నీళ్లు కలపడం వరకు ఓకే.. కానీ కొందరు మాత్రం పాలను చాలా ప్రమాదకరంగా కల్తీ చేస్తున్నారు. రాప్తాడు మండలం బండమీదపల్లిలో ఈ మేరకు పక్కా సమాచారం అందుకున్న విజిలెన్స్ అధికారులు రామిరెడ్డి నిర్వహిస్తున్న కల్తీ పాల తయారీ కేంద్రంలో, ఆయన నివాసంలో విజిలెన్స్ అధికారులు సోదాలు చేశారు. అక్కడ పాల చిక్కదనం కోసం కల్తీ చేస్తున్నట్లు గుర్తించారు.. కొన్ని మిశ్రమాలను స్వాధీనం చేసుకున్నారు. పాలలో చిక్కదనం వచ్చేందుకు వీలుగా.. అందులో పామాయిల్, ఉప్పు, మాల్టోడెక్స్టిన్ పౌడర్‌ను నీటిలో కలిపిన తర్వాత ఆ మిశ్రమాన్ని పాలలో కలుపుతున్నట్లు గుర్తించారు.పాల వ్యాపారం నిర్వహిస్తున్న రామిరెడ్డి స్థానిక పాడి రైతుల నుంచి రోజుకు 300 లీటర్ల వరకు పాలు సేకరించేవాడు. ఆ పాలలో కల్తీ మిశ్రమాన్ని కలిపేవాడు.. అప్పుడు పాలు చిక్కగా మారేవి. రామిరెడ్డి అదనపు ఆదాయం కోసం ఇలా చేస్తున్నట్లు అంగీకరించినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. ఈ కల్తీపాలు తాగితే గ్యాస్ట్రిక్, కేన్సర్ బారినపడే ప్రమాదం ఉందని.. కల్తీ పాల నమూనాలను పరీక్షల నిమిత్తం హైదరాబాదులోని ల్యాబ్‌కు పంపుతున్నామని చెప్పారు. ఫుడ్ సేఫ్టీ అధికారుల సమక్షంలో కల్తీ పాల తయారీ కేంద్రాన్ని సీజ్ చేసి.. నివేదిక వచ్చాక చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. రామిరెడ్డి ఈ కల్తీ పాలను విజయ, గాయత్రి డెయిరీలకు సరఫరా చేస్తున్నట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు.

**అనంతపురం మధ్యాహ్న భోజనం సరుకులు మాయం**

ఎన్బీకుంట ఉన్నత పాఠశాల నుంచి మధ్యాహ్న భోజనానికి సంబంధించిన సరుకుల మాయం అంశం కలకంరేపింది. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకురాలు సాధికున్నిసా భర్త అమీర్‌పీరా బియ్యం, కోడిగుడ్లు, హార్లిక్ బాటిళ్లను ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. ఆదివారం రాత్రి బైక్‌పై తరలిస్తుండగా.. అటు వైపు వచ్చిన పాఠశాల ఛైర్మన్ బాబ్జి గుర్తించారు. ఆయన వెంటనే మొబైల్‌లో వీడియో తీశారు.. సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్ అయ్యాయి.వెంటనే పలు పార్టీల నేతలు పాఠశాలకు వచ్చి ప్రధానోపాధ్యాయినితో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం బియ్యం, కోడిగుడ్లను ఇంటికి తరలింపు సరికాదన్నారు.. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. అయితే మధ్యాహ్న భోజన నిర్వాహకురాలి ఇల్లు పాఠశాలకు దగ్గరలో ఉండటంతో.. వంట చేయడానికి బియ్యాన్ని శుభ్రం చేయడానికి తీసుకెళ్లినిట్లు తమతో చెప్పారని స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు శిరీష అంటున్నారు. అయితే కోడిగుడ్లు తీసుకెళ్లమని తాము చెప్పలేదన్నారు. ఈ అంశంపై స్థానిక పోలీసులు ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఈ అంశంపై క్లారిటీ రావాల్సి ఉంది.

# అటవీ విస్తీర్ణాన్ని తగ్గించే ఏ పని చేయొద్దు.. కేంద్రం, రాష్ట్రాలకు సుప్రీం ఆదేశం



న్యూఢిల్లీ : అటవీ విస్తీర్ణాన్ని తగ్గించే ఏ పని చేయొద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించారు. అటవీ విస్తీర్ణాన్ని తగ్గించే ఏ చర్యలనైనా నిషేధిస్తున్నట్లు పేర్కొంది. అటవీ (సంరక్షణ) సవరణ చట్టం, 2023ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ ను విచారించిన న్యాయస్థానం ఈ తీర్పును వెలువరించింది. కేంద్ర ప్రభుత్వం అటవీ (సంరక్షణ) చట్టంలో చేసిన సవరణల కారణంగా 1.97 లక్షల చదరపు కిలోమీటర్ల భూమి అటవీ ప్రాంతం నుండి మినహాయించబడిందని పిటిషన్‌లో పేర్కొన్నారు.ఏదైనా ముఖ్యమైన పనికి అటవీ భూమిని ఉపయోగించాల్సి వస్తే, చెట్లను నాటడానికి ఇతర భూమిని అందించాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి నోటీసు జారీ చేసింది. అటవీ విస్తీర్ణాన్ని తగ్గించే ఏదీ అనుమతించబోమని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్ లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. 'తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు, అటవీ భూమి తగ్గింపుకు దారితీసే ఎటువంటి చర్యను భారత ప్రభుత్వం లేదా ఏ రాష్ట్రం తీసుకోకూడదని ఆదేశిస్తున్నాము' అని ధర్మాసనం పేర్కొంది.కొన్ని పిటిషన్ల విచారణ సందర్భంగా ఈ అంశం ప్రస్తావనకు రాగా.. వాటిలో ఒకటి రిటైర్డ్ భారత అటవీ అధికారుల బృందం దాఖలు చేసింది. ఈ పిటిషన్లు ఈ సవరణను సవాలు చేస్తూ, ఇది పెద్ద అడవుల నుండి చట్టపరమైన రక్షణను తొలగిస్తుందని, అటవీయేతర ప్రయోజనాల కోసం వాటిని ఉపయోగించుకునే అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నాయి. చట్టంలో మార్పు భారత దశాబ్దాల నాటి అటవీ పాలన వ్యవస్థను దెబ్బతీస్తుందని పిటిషనర్లు తెలిపారు.సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్, న్యాయవాది కౌశిక్ చౌదరి వాదనలు వినిపిస్తూ.. పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ చెట్ల సంఖ్యను పెంచడానికి ఒక చట్టబద్ధమైన యంత్రాంగాన్ని రూపొందించిందని, అయితే అది భారతదేశ అటవీ విస్తీర్ణానికి చాలా హానికరం అని అన్నారు. మంత్రిత్వ శాఖ ఆమోదించిన యంత్రాంగం ప్రధానంగా అటవీ భూమిని అటవీయేతర ప్రయోజనాల కోసం సులభంగా మళ్లించడానికి ఉద్దేశించిబ డిందని వారు వాదనలు వినిపించారు. కేంద్రం తరపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్లు చేసిన ఆరోపణలపై ప్రభుత్వం స్పందిస్తుందని, దీనికి మూడు వారాల సమయం కావాలని కోరారు. తదుపరి విచారణ తేదీన దేశంలో ప్రకటించిన అటవీ ప్రాంతంపై స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేస్తామని కోర్టుకు హామీ ఇచ్చారు.

**అడవుల సంరక్షణకు కీలక నిర్ణయం**

భారతదేశ అడవుల సంరక్షణకు ఈ నిర్ణయం చాలా ముఖ్యమైనది. దీనివల్ల అటవీ భూమిని అటవీయేతర ప్రయోజనాలకు ఉపయోగించకుండా, దేశంలోని అటవీ విస్తీర్ణం తగ్గకుండా చూసుకోవచ్చు. పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడంలో అడవులు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి కాబట్టి పర్యావరణ పరిరక్షణకు కూడా ఈ నిర్ణయం ముఖ్యమైనది. ఈ నిర్ణయం అడవులపై ఆధారపడిన వారికి కూడా ఉపశమనం కలిగిస్తుంది. ఈ నిర్ణయం అడవులను సంరక్షించి, భవిష్యత్ తరాలకు వాటిని సంరక్షించేలా చేస్తుంది.

# జగన్ పై అనర్హత వేటు సాధ్యమేనా? రూల్స్ ఏం చెప్తున్నాయి?



అమరావతి : ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో సీఎంగా ఉన్న వైఎస్ జగన్ కు బాధితుడైన రెబెల్ ఎంపీ రఘురామకృష్ణం రాజు.. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో టీడీపీ ఎమ్మెల్యేగా, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ గా ఉన్నారు. అయితే రఘురామరాజు డిప్యూటీ స్పీకర్ అయ్యాక వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇప్పటివరకూ అసెంబ్లీకి రాలేదు. తొలుత ఆయన్ను అసెంబ్లీకి రావాలని వ్యక్తిగతంగా కూడా కలిసి విజ్ఞప్తి చేసిన రఘురామ.. ఆ తర్వాత కూడా స్పందనలేకపోవడంతో ఢిల్లీలో అనర్హత వేటు హెచ్చరిక చేశారు.అసెంబ్లీకి హాజరు కావడం సభ్యుల బాధ్యత అని, ఎవరైనా సభ్యుడు వరుసగా 60 రోజుల పాటు అసెంబ్లీకి రాకపోతే ఆయనపై అనర్హత వేటు వేస్తామంటూ జగన్ ను ఉద్దేశించి రఘురామ తాజాగా చేసిన హెచ్చరిక చర్చనీయాంశమైంది. ఎమ్మెల్యేలపై అనర్హత వేటుకు రాజ్యాంగంలో పలు నిబంధనలు ఉన్నాయి. అయితే ఇందులో అసెంబ్లీకి వరుసగా 60 రోజులు రాకపోతే అనర్హత వేటు వేయొచ్చా లేదా అనే దానిపై నిబంధనలు ఏం చెబుతున్నాయో ఓసారి చూద్దాం..భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 191 ప్రకారం, ఒక ఎమ్మెల్యేను అనర్హుడిని చేయాలంటే- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో లాభదాయకమైన హోదాల్లో ఉంటే చేయొచ్చు. అలాగే ఎమ్మెల్యే మానసిక స్థితి సరిగా లేదని కోర్టు ప్రకటిస్తే ఇలా అనర్హుడిని చేయొచ్చు. ఎమ్మెల్యే ఏదైనా అప్పు తీసుకుని చెల్లించలేక దివాళా తీస్తే కూడా చేయొచ్చు. అలాగే భారత దేశ పౌరుడై ఉండి ఇతర దేశాల పౌరసత్వం తీసుకుంటే అనర్హత వేటు వేయవచ్చు. ఇలా ఆర్టికల్ 191లోని షరతుల వల్ల ఎవరినైనా అనర్హులుగా ప్రకటించవలసి వస్తే ఈ నిర్ణయం అంతిమంగా రాష్ట్ర గవర్నర్ తీసుకోవాలి. ఈ నిర్ణయానికి వచ్చే ముందు గవర్నర్ ఎన్నికల కమిషన్‌తో సంప్రదింపులు జరపాల్సి ఉంటుంది.ఫిరాయింపుల నిరోధక చట్టం, రాజ్యాంగంలోని షెడ్యూల్ 10 ప్రకారం కూడా ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించవచ్చు.ఎమ్మెల్యే రాజకీయ పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకుంటే. ఎమ్మెల్యే తమ రాజకీయ పార్టీ జారీ చేసిన ఆదేశాల ప్రకారం, పార్టీ నుండి ముందస్తు అనుమతి పొందకుండా సభలో ఓటు వేసినా లేదా ఓటు వేయకుండా దూరంగా ఉంటే కూడా అనర్హత వేటు వేయవచ్చు. ఏ పార్టీకి సంబంధం లేకుండా ఎమ్మెల్యేగా ఎన్నికైతే, ఎన్నికల తర్వాత రాజకీయ పార్టీలో చేరవచ్చు. కానీ పార్టీలోని మూడింట ఒక వంతు మంది ఎమ్మెల్యేలు తమ సభ్యత్వాన్ని వదులుకుంటే ఫిరాయింపుల నిరోధక చట్టంలోని నిబంధనలు వర్తించవు. బదులుగా దీన్ని విభజనగా పరిగణిస్తారు. ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హట వేటు స్పీకర్ నిర్ణయం పై ఆధారపడి ఉంటుంది.అయితే పార్లమెంట్ వరకూ మాత్రం ఓ ఎంపీ స్పీకర్ కు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వరుసగా 60 రోజుల పాటు సమావేశాలకు హాజరు కాకపోతే మాత్రం అనర్హత వేటు వేసే అవకాశం ఉంది. దీంతో గతంలో ఎంపీగా పనిచేసిన రఘురామ.. ఈ నియమాన్ని అసెంబ్లీకి వర్తింపచేసి చెప్పి ఉంటారని భావిస్తున్నారు. ఇది కాకపోతే మాత్రం ఎమ్మెల్యేపై అసెంబ్లీకి 60 రోజులు రాలేదన్న కారణంతో అనర్హత వేటు కుదరదని నిపుణులు చెప్తున్నారు. మరోవైపు అసెంబ్లీ అధికారులు మాత్రం సభ్యుల అనర్హతపై స్పీకర్ నిర్ణయమే అంతిమం అంటున్నారు.

# Quest for clean energy

With a strong financial backing, the country is poised to make nuclear power a cornerstone of its energy mixAs India continues its journey toward energy transition and sustainability, the role of nuclear power has become increasingly vital. The Union Budget 2025-26, presented by Finance Minister Nirmala Sitharaman, earmarked Rs 20,000 crore for the Nuclear Energy Mission, aiming to significantly enhance India's nuclear energy capacity. This ambitious initiative is set to propel India towards achieving at least 100 GW of nuclear energy capacity by 2047, a significant leap from the current 8 GW. Presently, nuclear energy constitutes less than 2 per cent of India's total energy mix. With an installed capacity of 8 GW, India's nuclear sector lags behind other energy sources, such as coal, solar and wind. The Modi government is prioritising nuclear power as a stable and clean energy source. The July 2024



Budget had already set the stage for nuclear expansion by highlighting the need to amend the Atomic Energy Act of 1962 to allow private sector participation in nuclear power generation. The 2025-26 Budget builds upon this foundation by reinforcing the push for small modular reactors (SMRs). India's ambitious renewable energy targets include achieving 500 GW of non-fossil fuel energy capacity by 2030. While solar and wind energy play a crucial role in this mix, they are subject to weather conditions and require large-scale energy storage solutions. Nuclear energy, on the other hand, provides continuous, low-carbon power without the intermittency issues of renewables. SMRs, with a capacity of up to 300 MW, offer distinct advantages over conventional nuclear reactors. Their modular design allows for quicker assembly, reduced costs and enhanced safety features. By promoting indigenously developed SMRs, India aims to increase its self-reliance in nuclear technology and reduce dependency on foreign nations. The allocation of Rs 20,000 crore under the Nuclear Energy Mission signals a clear intent to boost nuclear power generation. This funding will support research and development in indigenous nuclear technologies, particularly SMRs. Infrastructure development will be a key focus, with plans to set up at least five SMRs by 2033 as part of a long-term nuclear expansion plan. Despite its benefits, nuclear energy in India faces several challenges. Regulatory barriers exist due to the Atomic Energy Act and the Civil Liability for Nuclear Damage Act, which currently limit private sector involvement and require amendments. Public concerns on safety remain a significant issue, as nuclear accidents worldwide have created scepticism, necessitating stringent safety protocols. Technological monopolies present another challenge, as nuclear technology is concentrated among a few global players, making domestic capacity-building initiatives essential. But a push for nuclear energy is the need of the hours. It will reduce country's carbon footprint, enhance energy security, and meet its growing electricity demands sustainably.

# The impact of tariffs: Global shifts and the US dilemma

From China's rapid economic ascent to the stagnation facing developed nations, trade tariffs have profound effects, influencing international tradeThe present world is witnessing a situation of several impending tariffs on international trade. Tariffs in international trade are an instrument to reduce imports from specific countries and to promote indigenous production of goods and services. Countries grow rich by producing and selling value-added goods and services. The buyers of these goods and services can be within the country or outside. Obviously, more buyers are outside than inside and for this reason, exports hold the prime key to countries' enrichment.The newly installed government in the USA is proposing to impose trade tariffs on several countries ostensibly to reduce the burden of taxes on the domestic population and promote indigenous manufacturing of goods. For any country, it is the balance of trade i.e. the excess of exports over imports that determines its buying capacity in the international market as well the strength of its monetary currency vis-a-vis the international ruling currency US Dollar. This is true of every country except the USA because its currency is not pegged to gold whereas other currencies are. For this reason, we see how post World War 2 (1939-1945), Japan and Germany developed fast a big indigenous manufacturing capability based on modern technologies and through extensive exports of valued added industrial goods like machinery, automobiles and other technological products.The currencies of these countries gradually strengthened and a stage was reached when their products became price uncompetitive in exports. For example, the Japanese Yen which was equivalent to approximately 0.01 USD in the year 1994 is now traded for USD 0.0064 in 2025. This was true of most of the developed countries at that time (1990 to 2000). The result was that diminishing price competitiveness in exports led to an industrial and economic decline. This led to the constitution of WTO and GATT through which this stagnation hit the economies of the developed countries that sought a revival of high trade and growth. However, the advent of China and its rapid rise on the world economic horizon changed the scenario dramatically and rather unexpectedly. The controlled tariff regime and its regulation under the GATT were greatly leveraged by China through a unique model of economic growth based on high borrowing, mega-scale production and export focus. While all the above was going on, even the Chinese economic model began to falter because it was unsustainable, being heavily debt and export-dependent. The stagnating economies of Europe and many other countries sought to revive growth through tariffs. Tariffs are basically import duties enabling higher costs of landed goods imported from specific countries. The agreed tariffs under GATT helped the developed countries to grow, albeit to a small degree because of the limitations imposed by demographic factors and technological obsolescence, besides the economic blizzard unleashed by China. The result of the above developments was that in the last 5-10 years, countries have become increasingly protective and insular in their trade practices and have started putting tariff barriers to protect and bolster their domestic industries. The case of the USA is typical and different. It has been exporting high-technology goods and liberally importing low-end consumer goods for a long period. But high technology goods including arms and ammunitions export could not keep pace with its requirements due to ever-changing security scenarios, absorption or development of high technology in countries like India, Brazil and South Africa.




This has led to the debt of the USA touching an astronomically high figure of 33 trillion USD. This is long-term unsustainable. With the growth of domestic technologies and production facilities in the erstwhile third-world countries, of which India is a prime example, export prospects of US-made products have fallen considerably.This is also due to the emergence of Chinese multinational companies which are giving a serious challenge to the existing MNCs in Europe and the USA. But the tariff war by the USA on specific countries of the world is not going to be a panacea for its impending economic ills. Its population will have to be made more productive.With a very high cost of production due to the high cost of services and labour, the US economy is presently not in a favourable position to compete for international exports of lower-end consumer goods in general. Even for high technology goods like warfare and space technology products, it cannot today compete with emerging industrial economies like China and India. What is happening to the USA is quite opposite to what happened to Japan and Germany in the late nineties and thereafter.The continuing strengthening of the USD is due to the flight of the dollar from various countries to the USA by the operations of FIs and FIIs. Excess of money supply in the US economy will lead to runaway inflation which will further impact adversely its middle and lower class population. The imposition of high tariffs on imported goods will have the same effect.If the USA chooses to abolish income tax alongside import tariff increase, it could very well end up with huge domestic fiscal deficits which will have to be met by debt or currency printing. Thus what the present US government contemplates could well land it into an economic inflationary spiral.This situation will be exactly a more intense version of what the government desires to remedy presently. It could be almost something like falling from the frying pan into the fire.The possibility of all this happening becomes pronounced because of the coming together of BRICS nations and the usage of parallel currencies for international trade. Also, the fact that many countries could well retaliate with counter-tariffs on the USA after the US imposed tariffs strengthens further the above possibility. Given this, the best course of action for the US would be to link once again its currency with gold — a process of reversal of what was done in 1971. This will lend stability and sustainability to the US economy and also to the global economy. In general, the matter of trade tariffs is best left to individual countries, looking at their resources and economic circumstances.Global countries have always been historically interdependent because of their specific areas of strengths and weaknesses in resources. The naturally existing areas of resource abundance and deficiency will remain. However social and political factors are dynamic and will always impinge on policy pronouncements. The prudent and perseverant will win even in this arena.

# The human touch in AI: Why we anthropomorphise machines

As AI continues to evolve, it is crucial to maintain clear boundaries between machine intelligence and human cognitionIn an era increasingly defined by artificial intelligence (AI), a curious psychological phenomenon has emerged—humans are anthropomorphising AI tools. From virtual assistants like Siri and Alexa to large language models like ChatGPT, people often ascribe human-like emotions, intentions and even personalities to these systems. While this tendency may seem benign or even endearing, it has profound implications for society, ethics, and the way we perceive technology.By giving AI tools human-like names, voices and personalities, developers create a sense of familiarity and comfort. For instance, when Alexa responds with a cheerful “Hello!” or when ChatGPT uses conversational language to explain complex topics, users are more likely to feel at ease. This human-like interaction fosters trust, making people more willing to rely on AI for tasks ranging from scheduling appointments to providing emotional support.A lot of evidence points to psychological causes for this behaviour. As a species, we have an innate propensity to attribute human characteristics to things that do not exist. Even inanimate things, like animals and objects, can have feelings and purposes.The advent of AI has amplified this tendency to an unprecedented degree by creating tools that can engage in decision-making, interactive communication and natural language processing in ways that are reminiscent of humans. Incorporating human-like characteristics into AI systems takes advantage of this natural propensity, making them appear more relatable and trustworthy. While the benefits of anthropomorphising AI are evident, the practice is not without its pitfalls. When AI tools are designed to mimic human behaviour too closely, users may forget they are interacting with a machine.This blurring of lines can lead to over-reliance, misplaced trust, and even exploitation. For instance, a user might confide deeply personal information to a chatbot, unaware that their data could be stored, analysed, or misused.Deploying AI tools in delicate situations raises even more serious ethical concerns. Take into account the application of AI in counselling and treatment. Although a chatbot designed to mimic human behaviour can offer some assistance, it



can’t replace a human expert when it comes to empathy and moral reasoning.Users’ potential misunderstanding of AI as a substitute for human therapists highlights the importance of openness and limits. The ethical ramifications of anthropomorphisation need to be considered by regulators and lawmakers as AI becomes more integrated into everyday life. AI tools do not yet possess awareness, emotions, or free will; thus, companies must be forthright in informing consumers of these limits.Another important point is that AI could be used in a deceptive way. Companies and governments might use human-like AI to make convincing and emotionally engaging connections. AI chatbots used for customer service or political campaigns might quietly sway people’s views and choices, which raises concerns about ethics and whether users agree to this influence.While AI can enhance productivity, creativity, and convenience, it is essential to maintain a clear distinction between human intelligence and machine intelligence. Designers should focus on developing efficient and useful AI without encouraging unrealistic emotional attachments. Additionally, individuals should cultivate a healthy scepticism toward AI interactions, recognising the sophisticated abilities yet realising that they are fundamentally non-human. The moment humans forget social interactions and machines start social interactions, it’s the end of humanity.

# Budget 2025: A game changer for MSMEs and startups


With focus on financial accessibility, technology and market linkages, the budget will strengthen India’s startup ecosystem and boost employment Micro, Small and Medium Enterprises (MSMEs) are the backbone of India’s economic structure, contributing nearly 30 per cent to GDP, 45 per cent to our exports and generating employment for over 200 millions. The budget for 2025-26 holds much promise for the 5.7 crore MSMEs in India. As India chases its ‘Viksit Bharat’ dream, Agriculture, the MSME sector, Investment and Exports have been identified as the key engines for driving growth. MSMEs account for about 27 per cent of India’s Gross Domestic Product (GDP), positioning themselves as the backbone of economic activity and growth.Ranging from small-scale artisans and local service providers to growing businesses across rural and urban India, MSMEs are diverse and significantly contribute to industrial output and innovation in India. In line with the government’s recognition of MSMEs as the ‘second engine’ of economic expansion, the 2025-26 Budget introduces key reforms to enhance financial accessibility, technological adoption, and market linkages.A notable step was the enhancement of the credit guarantee cover for MSMEs from Rs 5 crores to Rs 10 crores, leading to additional credit of Rs 1.5 lakh crore over the next 5 years. By enhancing the investment and turnover limits, the 20.09 million registered MSMEs (19.4 million micro-enterprises, 5,54,000 small enterprises and 52,000 medium enterprises) now have greater



and easier access to capital for technological upgradation and to build efficiencies.Traditionally, MSMEs have battled limited access to affordable and timely credit, inadequate infrastructure, and complex regulations. The increased guarantee cover addresses one of the major pain points for MSMEs and start-ups while the budget’s continued emphasis on skilling promises an ongoing supply of skilled labour.As of January 2025, India has over 159,000 recognised startups, securing its place as the world’s third-largest startup ecosystem. The special funding options for start-ups and first-time entrepreneurs in the budget are likely to encourage more individuals to start businesses, innovate and generate employment. In this regard, to additional Rs 10,000 crore Fund of Funds Scheme (FFS) and the proposed Deep Tech Fund will provide crucial capital for startups, particularly in AI, Climate Tech, and Agri Tech. Enhanced MSME support and policies will improve the ease of doing business and further accelerate growth for future entrepreneurs.The new simplified taxation and regulatory framework will attract private capital, which in turn will further accelerate growth. Many MSMEs are labour-intensive. Key industries like leather, and textiles are major employment generators. The focus on improving productivity and quality of the leather industry goods through Government schemes that support design, machinery etc will positively impact the sector’s export potential and generate employment too.With the Government’s aim to make India a global hub for toys, MSMEs can consider setting up units in identified clusters to create an ecosystem that manufactures world-class toys while promoting Indian toy makers, who can perhaps use the infrastructure in these clusters to explore overseas markets. Food processing is another sector that has received attention in the budget and which can make the MSME sector in our country more robust. It gives our farmers an opportunity to sell their produce, gives businesses an opportunity to add value and also generates employment in the north-east region which needs more economic opportunities.The direct tax benefits provided in the Budget will bolster consumption-led demand through enhanced disposable incomes in the hands of taxpayers. This will further give impetus to MSME production and enhance their overall growth and development. Agriculture is the backbone of the Indian economy and has rightfully received attention in the budget.Most of our farmers hold small and medium land areas and come under the MSME category. By focusing on 100 districts with low productivity, moderate crop intensity and below-average credit parameters, the farming output will get a boost.Missions promoting pulse cultivation, and fruit and vegetable cultivation are bound to improve agricultural practices, infrastructure, employment opportunities, access to credit and promote the food processing industry. It will also help develop the backward areas of rural India and curtail urban migration significantly. The substantial increase in credit through Kisan credit cards is also commendable.India’s traditional textiles have received a lift with the mission to improve cotton production using sustainable practices and technological support. Not just cotton farmers, but the Indian textile industry has a chance to reclaim its past glory, especially with the political upheaval in neighbouring Bangladesh pushing textile units there into a tailspin.The proposal to transform India Post into a large supply chain across rural India will link up rural artisans to entrepreneurs and markets. While these measures could significantly enhance the growth trajectory of MSMEs and startups, solidifying their role as key drivers of the Indian economy, the need for simpler cross-border payments to enable seamless global trade and include service exports under interest equalisation schemes could further reduce operational hurdles and encourage more units to be set up.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM







# భారత జట్టులోకి అతన్ని తీసుకోండి: అశ్విన్



టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ఎంపిక చేయాలని మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. దుబాయ్ వేదికగా జరిగే ఈ టోర్నీలో అతన్ని ఆడిస్తే టీమిండియాకు కీలకమవుతాడని చెప్పాడు. ఇంగ్లండ్‌తో ఇటీవల ముగిసిన ఐదు టీ20ల సిరీస్‌లో వరుణ్ చక్రవర్తి 14 వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. అయితే ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌తో పాటు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ఎంపిక చేసిన జట్టులో వరుణ్ చక్రవర్తికి అవకాశం దక్కలేదు.తాజాగా తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా వరుణ్ చక్రవర్తి గురించి మాట్లాడిన అశ్విన్.. అతనిపై ప్రశంసల జల్లు కురిపించాడు. వరుణ్ చక్రవర్తిని భారత వన్డే టీమ్‌లోకి తీసుకోవాలని సలహా ఇచ్చాడు. ఇప్పటి వరకు వన్డే క్రికెట్ ఆడని వరుణ్ చక్రవర్తిని ముందుగా ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఆడించాలన్నాడు. ఓ పేసర్‌ను తప్పించి మరీ వరుణ్ చక్రవర్తిని తీసుకోవాలని సెలెక్టర్లను కోరాడు.'వరుణ్ చక్రవర్తి ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో ఉండాలా? వద్దా? అనేది మాట్లాడుకుందాం. వరుణ్ చక్రవర్తి ఛాంపియన్స్ ట్రోఫీ ఆడేందుకు అవకాశం ఉందని అనుకుంటున్నా. ఎందుకంటే ఈ టోర్నీ బరిలో నిలిచే జట్లు ప్రొవిజనల్ టీమ్స్‌ను మాత్రమే ప్రకటించాయి. మార్పులు చేర్పులకు ఇంకా అవకాశం ఉంది. కాబట్టి వరుణ్ చక్రవర్తిని తీసుకునేందుకు ఛాన్స్ ఉంది. ఈ టోర్నీ కోసం ఎంపిక చేసిన భారత జట్టును గమనిస్తే.. ఒక పేసర్‌ను తప్పించి ఎక్స్‌ట్రా స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తిని తీసుకునే అవకాశం ఉంది. చక్రవర్తి కోసం ఎవర్నీ తప్పించాలనేది నాకు తెలియదు. సెలెక్టర్లు ఏం చేస్తారో చూద్దాం.ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లోనూ వరుణ్ చక్రవర్తిని ఆడించాలి. అతన్ని నేరుగా ఛాంపియన్స్ ట్రోఫీ ఆడించడం అంత సులువైన పనికాదు. అతను ఇప్పటి వరకు వన్డే క్రికెట్ ఆడలేదు. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లో వరుణ్ చక్రవర్తికి అవకాశం ఇస్తారని అనుకుంటున్నా. ఈ సిరీస్‌లో ఆడించకుంటే అతను ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపికవ్వడం కష్టమే. ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డు అందుకున్న వరుణ్ చక్రవర్తిని అభినందిస్తున్నా. ప్రస్తుతం అంతర్జాతీయ టీ20ల్లో అతనే చక్రవర్తి. అతను మరింత ఎదగాలని కోరుకుంటున్నా.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. ఫిబ్రవరి 6 నుంచి ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుండగా.. ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీకి తెరలేవనుంది. ఇప్పటికే ఈ టోర్నీలో పాల్గొనే దేశాలు తమ జట్లను ప్రకటించాయి. భారత్ నలుగురు స్పిన్నర్లతో 15 మంది సభ్యులతో కూడిన జట్టును ఎంపిక చేసింది. ఐసీసీ రూల్స్ ప్రకారం ఫిబ్రవరి 11 వరకు జట్టులో మార్పులు చేర్పులు చేసుకోవడానికి ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలోనే వరుణ్ చక్రవర్తిని జట్టులోకి తీసుకుంటారనే చర్చ జరుగుతోంది.

# చరిత్ర సృష్టించిన శివమ్ దూబే.. కోహ్లీ, ధోనీకి సాధ్యం కానీ రికార్డ్ సొంతం!

టీమిండియా బ్యాటింగ్ ఆల్‌రౌండర్ శివమ్ దూబే చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో అత్యంత అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. టీ20 క్రికెట్ దిగ్గజాలు కోహ్లీ, ధోనీ, రోహిత్, సూర్యకుమార్ యాదవ్‌లకు సాధ్యం కానీ వరల్డ్ రికార్డ్‌ను తన పేరిట లిఖించుకున్నాడు. ఇంగ్లండ్‌తో ముంబై వేదికగా జరిగిన ఐదు టీ20 ద్వారా శివమ్ దూబే ఈ ఫీట్ సాధించాడు.వాస్తవానికి ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో శివమ్ దూబేకు అవకాశం దక్కలేదు. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి, రింకూ సింగ్ గాయపడటంతో వారి స్థానాల్లో బీసీసీఐ శివమ్ దూబే, రమణ్‌దీప్ సింగ్‌లను ఎంపిక చేసింది. రింకూ సింగ్ రీఎంట్రీ ఇచ్చినా.. నితీష్ కుమార్ రెడ్డి పక్కటెముకల గాయంతో సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. రెండో టీ20కే శివమ్ దూబే అందుబాటులోకి వచ్చినా.. అతనికి అవకాశం ఇవ్వలేదు.నాలుగో టీ20లో తుది జట్టులోకి వచ్చిన శివమ్ దూబే సంచలన బ్యాటింగ్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. కంకషన్ గాయం కారణంగా బ్యాటింగ్‌కు మాత్రమే పరిమితమయ్యాడు. అయినా హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. ఆఖరి టీ20లో అభిషేక్ శర్మ విధ్వంసకర శతకంతో చెలరేగగా.. శివమ్ దూబే 13 బంతుల్లో 30 పరుగులతో సత్తా చాటాడు. అనంతరం బౌలింగ్‌లో 2 కీలక వికెట్లు తీసాడు. ఈ ప్రదర్శనతో కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌పై వచ్చిన విమర్శలకు తనదైన శైలిలో బదులిచ్చాడు.శివమ్ దూబే సూపర్ పెర్ఫామెన్స్‌తో నాలుగో టీ20లో 15 పరుగులతో గెలిచిన టీమిండియా.. ఆఖరి మ్యాచ్‌లో 150 పరుగుల తేడాతో గెలుపొందింది. దాంతో శివమ్ దూబే తన పేరిట ఓ యూనిక్ రికార్డ్‌ను లిఖించుకున్నాడు. అంతర్జాతీయ టీ20ల్లో వరుసగా 30 మ్యాచ్‌లు గెలిచిన తొలి ప్లేయర్‌గా చరిత్రకెక్కాడు.2019లో బంగ్లాదేశ్‌తో అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్ర చేసిన శివమ్ దూబే ఇప్పటి వరకు 35 టీ20లు ఆడాడు. దూబే అరంగేట్ర మ్యాచ్‌లో టీమిండియా 7 వికెట్లతో ఓడగా..అతని ఐదో టీ20లోనూ టీమిండియా 8 వికెట్ల తేడాతో ఓడింది. ఆ తర్వాత దూబే ఆడిన 30 మ్యాచ్‌ల్లోనూ భారత్ గెలిచింది.ఈ రికార్డ్‌ను తెలియజేస్తూ చెన్నై సూపర్ కింగ్స్ శివమ్ దూబేను ఎక్స్ వేదికగా అభినందించింది. 'దూబే ఆడితే భారత్‌కు విజయమే. 30-0 కొనసాగుతూనే ఉంది. 11/12/2019 టీ20ల్లో దూబే విజయాల పరంపర కొనసాగుతూనే ఉంది'అని క్యాప్షన్‌గా పేర్కొంది.

# 'తండేల్' కోసం రాజు, బుజ్జితల్లి తీసుకున్నది ఎంతంటే..!



నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా చందు మొండేటి దర్శకత్వంలో రూపొందిన 'తండేల్' సినిమా ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. భారీ అంచనాల నడుమ బన్నీ వాసు ఈ సినిమాను నిర్మించారు. అల్లు అరవింద్ ఈ సినిమాకు సమర్పకుడిగా వ్యవహరిస్తున్న కారణంగా అంచనాలు భారీగానే ఉన్నాయి. సాధారణంగా గీతా ఆర్ట్స్ నుంచి సినిమా అంటే మినిమం ఉంటుంది అనే నమ్మకంతో ప్రేక్షకులు ఉంటారు. కనుక ఆ నమ్మకంను నిలబెట్టుకునేందుకు బన్నీ వాసు చాలానే ఎక్కువ ఖర్చు చేసి ఈ సినిమాను నిర్మించారు. కార్తికేయ 2 సినిమా తర్వాత చందు మొండేటి నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి.తండేల్ సినిమాలో శ్రీకాకుళంకు చెందిన మత్స్యకారులను గురించి చూపించబోతున్నారు. సినిమా కథలో 50 శాతం నిజం ఉంటే, మిగిలిన 50 శాతంను కల్పితంగా మేకర్స్ చెబుతున్నారు. పాకిస్తాన్ జైల్లో పడే ఇండియన్ జాలర్లను ఎలా కాపాడారు అనే విషయాలను సినిమాలో చూపించబోతున్నారు. నాగ చైతన్య సాధారణ కుర్రాడి నుంచి తండేల్(నాయకుడు)గా ఎలా మారాడు అనేది సినిమా కథగా చెబుతున్నారు. అల్లు అరవింద్ చెబుతున్న దాని ప్రకారం నాగ చైతన్య కెరీర్ బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చాడట. ఇది ఆయన కెరీర్‌లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీగా నిలుస్తుందని అంటున్నారు. అంతే కాకుండా సాయి పల్లవి సైతం మరోసారి తన సత్తా చాటబోతుందని అంటున్నారు.ఈ సినిమాలో నాగ చైతన్య తండేల్ రాజు పాత్రలో కనిపిస్తే, సాయి పల్లవి పక్కింటి అమ్మాయి తరహాలో బుజ్జి తల్లి పాత్రలో కనిపించబోతుంది. రాజు పాత్రలో కనిపించినందుకు గాను నాగ చైతన్య రూ.15 కోట్ల పారితోషికంను అందుకున్నాడని తెలుస్తోంది. ఇక సాయి పల్లవి సైతం ఈ సినిమాకు గాను అత్యధికంగా పారితోషికం అందుకుంది. సాధారణంగా తెలుగు కమర్షియల్ హీరోయిన్స్ రెండు నుంచి మూడు కోట్ల పారితోషికం అందుకుంటున్నారు. కానీ సాయి పల్లవి మాత్రం బుజ్జి తల్లి పాత్ర కి ప్రాణం పెట్టినందుకు గాను ఏకంగా రూ.5 కోట్ల పారితోషికంను అందుకుందని తెలుస్తోంది.దర్శకుడు చందు మొండేటి గత చిత్రం కార్తికేయ 2 సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకున్న కారణంగా ఈ సినిమాకు ఆయన సాలిడ్ చెక్‌ను అందుకుని ఉంటారు. ఇక పుష్ప 2 వంటి భారీ బ్లాక్ బస్టర్ సక్సెస్‌ను దక్కించుకున్న మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీ ప్రసాద్ ఈ సినిమాకు సంగీతాన్ని అందించారు. ఆయన ఈ సినిమాకి గాను భారీ మొత్తంలో పారితోషికంను అందుకున్నారని తెలుస్తోంది. మొత్తానికి ఈ సినిమా బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలుస్తుంది అనే నమ్మకంతో భారీ పారితోషికాలు ఇవ్వడం మాత్రమే కాకుండా కొన్ని సీన్స్‌కి ఊహకు సైతం అందని భారీ ఖర్చు చేశామని మేకర్స్ చెబుతున్నారు. సినిమాకు పాజిటివ్ బజ్ క్రియేట్ అయిన నేపథ్యంలో హిట్ టాక్ వస్తే భారీ వసూళ్లు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయి. తాము పెట్టిన బడ్జెట్ రావాలంటే హిట్ టాక్ రావాల్సిందే అని బన్నీ వాసు ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు.

# ఇన్‌స్టాలో ప్రభాస్... పేరు ఆయనది, పోస్ట్‌లు వేరే వాళ్లవి!



సెలబ్రెటీల గురించి తెలుసుకునేందుకు వారి అభిమానులు సోషల్ మీడియాను ఆశ్రయిస్తారు. సెలబ్రెటీల అకౌంట్స్‌ను అనుసరించే వారి సంఖ్య లక్షల నుంచి కోట్లలో ఉంటుంది. హీరోలు, హీరోయిన్స్ పెట్టే పోస్ట్‌లను బట్టి ఫాలోవర్స్ సంఖ్య ఉంటుంది. హీరోలతో పోల్చితే హీరోయిన్స్ ఫాలోవర్స్ సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఒక్కో హీరోయిన్‌కి కోట్లలో ఇన్‌స్టా గ్రామ్ ఫాలోవర్స్ ఉంటారు. హీరోల్లోనూ కొద్ది మందికి కోటి అంతకు మించి ఫాలోవర్స్ ఉంటారు. కోటి అంతకు మించి ఫాలోవర్స్ ఉన్న హీరోల్లో రెబల్ స్టార్ ప్రభాస్ ఒకరు. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రభాస్‌కి 13 మిలియన్‌ల ఫాలోవర్స్ ఉంటారు. ప్రభాస్ నుంచి చాలా రేర్‌గా మాత్రమే పోస్ట్‌లు వస్తూ ఉంటాయి.సాధారణంగా పెద్దగా పోస్ట్‌లు చేయని ఖాతాలు నెటిజన్స్ ఫాలో అయ్యేందుకు ఆసక్తి చూపించరు. కానీ ప్రభాస్‌కి ఉన్న పాన్ ఇండియా క్రేజ్ నేపథ్యంలో నెటిజన్స్ ఆయన ఖాతాను భారీ ఎత్తున ఫాలో అవ్వడం మనం చూస్తూ ఉంటాం. రేర్‌గా మాత్రమే ప్రభాస్ నుంచి పోస్ట్‌లు వస్తూ ఉంటాయి. ఆ పోస్ట్‌లు సైతం ప్రభాస్ కాకుండా ఆయన టీం మెంబర్స్ వేస్తారని నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ చెప్పుకొచ్చారు. సోషల్ మీడియా అంటే పెద్దగా నచ్చని వ్యక్తి ప్రభాస్ అని, ఆయనకు ఎప్పుడూ మొబైల్‌కి దూరంగా ఉండాలి అనుకుంటారు. ఆయనకు సంతోషాన్ని ఇచ్చేవి చాలా చిన్న చిన్న విషయాలు. వాటిని వెతుక్కుంటూ ఉంటాడని పృథ్వీరాజ్ సుకుమారన్ చెప్పుకొచ్చారు.ఈ మలయాళ నటుడు ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... ప్రభాస్ ఎంత పెద్ద గొప్ప స్టార్ అయినా చాలా సింపుల్‌గా ఉంటాడు. స్టార్‌డం గురించి ఎప్పుడూ ఆలోచించరు. ప్రభాస్ పేరుతో ఉన్న ఇన్‌స్టా గ్రామ్ నుంచి వచ్చే పోస్ట్‌లు సైతం ఆయన చేయరు. ఈ మాటలతో ఫ్యాన్స్‌కి నిరాశ కలిగించి ఉంటే క్షమించాలి. ఫామ్ హౌస్‌లో సంతోషంగా గడుపుతూ ఉంటారు. మొబైల్ పని చేయని చోటుకు వెళ్దామని అంటూ ఉంటారు. చాలా మంది మొబైల్ లేకుంటే ఉండలేరు. కానీ ప్రభాస్ మాత్రం మొబైల్ లేకుంటే బాగుండు అనుకుంటారు. ఈ కాలంలో అలాంటి వారు ఉండటం చాలా అరుదుగా చూస్తూ ఉంటామని పృథ్వీరాజ్ చెప్పుకొచ్చారు.ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొంది ప్రేక్షకుల ముందుకు వచ్చిన సలార్ సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటించారు. ఆ సినిమా షూటింగ్ సమయంలో ప్రభాస్ తనకు సన్నిహితుడిగా మారాడు అంటూ పృథ్వీరాజ్ చెప్పుకొచ్చారు. ప్రభాస్‌తో ఒక్కసారి వర్క్ చేస్తే ఎవరైనా ఆయన తీరుకు ఫిదా కావాల్సిందే అని మరోసారి నిరూపితం అయ్యింది. ఎంత పెద్ద స్టార్ అయినా, వందల కోట్ల పారితోషికం తీసుకుంటూ ఉన్నా సింపుల్‌గా ఉండే వ్యక్తి ప్రభాస్ అంటూ ఆయనతో వర్క్ చేసిన వారు ఎంతో మంది అంటూ ఉంటారు. అది నిజమే అని పృథ్వీరాజ్ తాజా ఇంటర్వ్యూలో మరోసారి చెప్పుకొచ్చారు.

# సందీప్ కిషన్.. అందరికీ ఫస్ట్ అండ్ బెస్ట్ ఛాయిస్!

టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ కు ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు ఉన్న విషయం తెలిసిందే. టాలెంటెడ్ హీరోస్ లిస్ట్ లో ఆయన పేరు కచ్చితంగా ఉంటుంది. ప్రస్థానం మూవీతో ఇండస్ట్రీలోకి వచ్చిన ఆయన.. స్నేహగీతం చిత్రంతో హీరోగా మారారు. రొటీన్ లవ్ స్టోరీ సినిమాతో సోలో కథానాయకుడిగా తన కెరీర్ స్టార్ట్ చేశారు.అప్పటి నుంచి వరుస సినిమాలు చేస్తూ సినీ ప్రియులను అలరిస్తున్నారు. తన యాక్టింగ్ తో మెప్పిస్తున్నారు. కొన్నాళ్లుగా తెలుగు చిత్రాల్లో యాక్ట్ చేస్తూనే.. మిగతా లాంగ్వేజ్ మూవీల్లో కూడా సందడి చేస్తున్నారు. గత ఏడాది వివిధ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆయన.. ఇప్పుడు మజాకా మూవీతో బిజీగా ఉన్నారు.ధమాకా ఫేమ్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. ఫిబ్రవరి 21వ తేదీన రిలీజ్ కానుంది. అయితే ఇప్పటికే ఆ మూవీపై ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ కూడా మంచి రెస్పాన్స్ అందుకుంది. దీంతో సినిమా హిట్ అవుతుందని అంతా అంచనా వేస్తున్నారు.అయితే ఇప్పటికే ఊరిపేరు భైరవ కోనతో హిట్ కొట్టిన సందీప్.. ఇప్పుడు మజాకాతో కూడా మెప్పిస్తే ఆయన మార్కెట్ భారీగా పెరగడం ఖాయం. అదే సమయంలో సందీప్ కిషన్.. వివిధ ప్రాజెక్టులకు గాను ఫస్ట్ అండ్ బెస్ట్ ఛాయిస్ గా మారుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.ప్రముఖ ఓటీటీ నెట్ ఫ్లిక్స్ సూపర్ సుబ్బు టైటిల్ తో తమ ఫస్ట్ తెలుగు వెబ్ సిరీస్ రూపొందిస్తున్న విషయం తెలిసిందే. అందుకు సంబంధించిన టీజర్ ను రీసెంట్ గా రిలీజ్ చేయగా.. మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆ సిరీస్ లో సందీప్ కిషన్ హీరోగా నటిస్తుండగా.. టీజర్ ఆడియన్స్ లో భారీ అంచనాలు క్రియేట్ చేసింది.దళపతి విజయ్ కొడుకు జోసెఫ్ విజయ్ డైరెక్టర్ గా డెబ్యూ మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఆ సినిమాలో హీరోగా సందీప్ కిషనే నటిస్తున్నారు. కొంత కాలం క్రితం.. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ డెబ్యూ మూవీ హీరో సందీప్ కిషనే. మొత్తానికి ఒక మిడ్ రేంజ్ హీరో.. సినీ ఇండస్ట్రీలో ఫస్ట్ అండ్ బెస్ట్ ఆప్షన్ గా మారడం గమనించాల్సిన విషయం. అలా సందీప్ కిషన్.. తన టాలెంట్ తో వేరే లెవెల్ లో దూసుకుపోతున్నారనే చెప్పాలి.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH.
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM